REGD. NO. A. 18 విడిప్రతి 0-20 న. పై. శుక్రవారం 21-12-62

జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 34] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 51

చైనా పైశాచికత్వంతో శ్మశాన వాటికగా మారిన బోండిలా !

సరిహద్దుసమర సమీక్ష

మా పరిశీలకుడు

యుద్ధంలేదుగాని, అంతకంటేమించిన బాధ్యత దేశంమీద పడింది. చైనాప్రమాదం తాత్కాలికంగా ఇప్పుడు తొలగివుండ వచ్చు. కాని అది అనుక్షణం మనలను వెన్నంటే ప్రమాదమని మాత్రం గుర్తుంచుకోక తప్పదు. అందువల్లనే ముందుముందు ఎటువంటి సవాలునైనా విజయవంతంగా ఎదుర్కొనుటకు సైనికంగాను, పుత్రకుల విషయంలోను అవసరమైన చర్యలను దీసుకోవడం ప్రస్తుతం యుద్ధంచేయడంకంటే మించినబరువు బాధ్యత. అందువల్లనే మన ప్రభుత్వందానికి సమాయత్తమవుతున్నది.

సైనికంగా సంఖ్యనుపెంచడం, దానికి అవసరమైన ఆధునాతన ఆయుధ సంపత్తిని సమకూర్చడం జరగవలసివున్నది.

30 లక్షల సైనికబలంకలది చైనా. దాదాపు 3 వేల విమానాలను కలిగి, సైనిక శక్తిలో ప్రపంచంలో మూడవదిగా పరిగణించబడుతున్నదేశం చైనా. అంతేగాదు గొరిల్లా యుద్ధంలోను, ఎత్తైన, దట్టమైన మంచుతోగూడిన పర్వతసానువుల యుద్ధంలోను ఆరితేరినది చైనా. అలాంటిదానితో ఎదుర్కొనుటకు మనమెంత సమాయత్తం కావలసివుంటుందో వూహించుకుంటే, మన ముందున్న బాధ్యత ఎంత గురుతరమైనదో బోధపడుతుంది.

ఈ ప్రయత్నానికి మనసైనిక బడ్జెటు కనీసం రెట్టింపు కావలసిన అవసరం వున్నదని మన ప్రభుత్వం భావిస్తున్నది. అంటే 400 కోట్ల రూపాయలున్న మన సైనికవ్యయం, ఏటా 800 కోట్లు కావలసి వుంటుందన్నమాట. ఇందులో సగం మన సైనికుల జీతభత్యాలక్రిందనే సరిపోతుంది. మిగత సగం ఆయుధాలు, రోడ్లు వగైరాల మీద ఖర్చుచేయవలసి వుంటుంది. మన అవసరాలను చూచినపుడు ఇది పెద్ద మొత్తమని చెప్పలేము.

ఆయుధాలు, తదితర పరికరాలకు సంబంధించి మనదేశంలోని ఫ్యాక్టరీలు రోజుకు 24 గంటలు పనిచేస్తున్నవి. ఇక కొద్దికాలంలో మనకు అవసరమైన కొన్ని అంశాలను ఇవి తీర్చగలవు. ఇవిగాక విదేశాలనుండి తెచ్చుకోవలసినవి ఎక్కువగా వున్నవి. దానికి అమెరికా బ్రిటిషు దేశాలు సంసిద్ధతను చూపుతున్నవి. మన దీర్ఘకాల ఆయుధావసరాలు కనీసం 500 కోట్లయినా వుంటాయని అంచనా. దీనికి ప్రస్తుతం మనం డబ్బు చెల్లించవలసిన అవసరం లేకుండా సంపాదించుకోవడం ముఖ్యం. లేకుంటే మన ఆర్థికవ్యవస్థంతా చితికిపోతుంది; మన ప్రజాశ్రేయ కృషి కుంటుపడుతుంది. అందువల్లనే మన ప్రభుత్వం ఆ ప్రయత్నంచేస్తున్నది. మన తాటస్థ్య విధానాన్ని గౌరవిస్తూ, మన అంతరంగిక విషయాలలో ప్రమేయం పెట్టుకోకుండా పశ్చిమ రాజ్యాలు మందిమనను తేనుకొని మనకు కావలసిన సహాయం చేయగలమని ప్రకటించినవి.

కాని ఇకేసారి అటు పాకిస్థానుకు, ఇటు మనకు దీర్ఘకాలం ఆయుధ సహాయం చేయడం సాధ్యమా అనే ఆలోచన వారికి కల్గుతున్నట్లు ఈ వారంలో వస్తున్న వార్తలు తెల్పుతున్నవి. అందువల్లనే మన ఇరుదేశాలమధ్య వున్న వివాదాలు పరిష్కారం కావలెనని వారు వాంఛిస్తున్నారు. అప్పుడు ఈ ఉపఖండానికంతటికీ ప్రమాదకరమైన చైనీయులను మరింత గట్టిగా ఎదుర్కోవచ్చునని గూడా వారు అభిప్రాయపడుతున్నారు. మనమూ అలాంటి ఆలోచనలోనే వున్నాము. ఆ అవసరాన్ని పూర్తిగా గుర్తించాము. కాశ్మీరువిషయంలో పరిష్కారానికి ప్రయత్నిస్తున్నాము. పాకిస్థానుతో సోదర సంబంధాన్ని నెలకొల్పుకోవాలని ప్రయత్నిస్తున్నాము. పాకిస్థాను

—కొరవ 7 వ పేజీలో



సరిహద్దు సమరంలో మన సైనికులకు సేవచేయుటకు సంసిద్ధతను తెలియజేసిన నెల్లూరు పెద్దాస్పత్రి వైద్యబృందం: ఎడమనుండి కుడికి వరుసగా:- డాక్టరు ఎస్. చంద్రశేఖర్ నాయుడు; నర్సులు—యం. లక్ష్మీకాంతమ్మ, బి. సుశీలమ్మ, కె. ప్రసూనాంబ, ఏ. స్టాగెమ్మ సరస్వతమ్మ, ఏ. జయమ్మ.



ఈ నెల 15 తేది అకస్మాత్తుగా కూలిపోయిన గూడూరు సమీపంలో ట్రంకురోడ్డుమీదవున్న పంబలేరు బ్రిడ్జి.

—ఫోటో: పి. వి. సుబ్బారెడ్డి (గూడూరు)

ఆంధ్ర హైవేసుశాఖ అశ్రద్ధకు, అసమర్థతకు ప్రత్యక్ష నిదర్శనం గూడూరు బ్రిడ్జీలు!

మరొక వంతెనకూలి రాకపోకలకు అంతరాయం

మా విలేఖరి

ఆంధ్ర హైవేసుశాఖ అశ్రద్ధఅనండి, అసమర్థత అనండి, దానికి నెల్లూరు గూడూరు మధ్యవున్న ట్రంకురోడ్డు దుస్థితి; ముఖ్యంగా మనుబోలు గూడూరుమధ్య అలందర స్థితిలో, అపాయకరంగావున్న వంతెనలు నిదర్శనం.

పదేళ్ళక్రితం ఒకవంతెన కూలిపోయి, ప్రక్కన డైవర్షన్‌రోడ్డు వేయబడి, రాకపోకలు సాగుతుండగా, ఈనెల 15 తేది వుదయం మరొకబ్రిడ్జి (గూడూరుకు వుత్తరంగా ఒక మైలులో, 85/5 మైలువద్ద) అకస్మాత్తుగా కూలిపోయి, మద్రాసు-కలకత్తా గ్రాండుట్రంకు రోడ్డుమీద, రాకపోకలు పూర్తిగా నిల్చిపోయినవి. అంటే నెల్లూరు మద్రాసుమధ్య, నెల్లూరు గూడూరు మధ్య ట్రంకురోడ్డుమీద రాకపోకలకు పూర్తిగా అవరోధం ఏర్పడిందన్నమాట.

నెల్లూరునుండి దక్షిణంగాపోయే మద్రాసు, చిత్తూరు, తిరు, వెంకటగిరి వగైరా బస్సులన్నీగూడా గూడూరులోనే వుండి అక్కడనుండి అటు తిరుగుతున్నవి. గూడూరు-నెల్లూరు బస్సులు మూడు మాత్రం పొదలకూరు-సైదాపురంలమీదుగా గూడూరుకుపోయి వస్తున్నవి. నెల్లూరు-మద్రాసు మధ్య లారీలుగూడా ఈ మార్గాన నడుస్తుండినవిగాని, చెన్నూరువద్ద వున్న రెండు కాజ్‌వేలను దాటడం దుస్తరంగా వున్నదని, అందువల్ల తక్షణం ఈ రోడ్డు మరమ్మత్తులు జరగకుంటే, ఈ దారిన గూడా రాకపోకలు నిల్చిపోగలవని తెలుస్తున్నది. నిన్న ఒక బస్సువారు కారులో ఈమార్గాన గూడూరుకు బయలుదేరితే అక్కడకు చేరుటకు మూడు గంటలకాలం పట్టిందట. దీనినిబట్టే ఈరోడ్డుస్థితిని తెలుసుకోవచ్చు.

15 తేది పంబలేరుబ్రిడ్జి కూలుటకు కొన్ని నిమిషాలముందు రెండులారీలు ఆ బ్రిడ్జిమీదుగా దాటిపోయినవని, అవి దాటిపోవటంతోనే అది కూలిందని, అవి బ్రిడ్జి మీదవుండగా కూలివుంటే ఘోరమైన ప్రమాదం జరిగివుండేదని అంటున్నారు. అట్లనే, కూలినతర్వాత ఒకలారీ, ఆ బ్రిడ్జి అంచువరకుపోయి, ఆ దృశ్యంచూచి తక్షణము నిలబడకపోతే అదీ విపత్తుకు గురి అయివుండేదని అంటున్నారు. కూలే సమయంలో ఆ బ్రిడ్జిమీద ఏమీ లేకుండడం భగవదనుగ్రహంగా భావిస్తున్నారు.

పంబలేరు వగైరా వాగులకు కట్టబడిన వంతెనలు పురాతనమైనవని, ఇరువది రావడమువల్లను, గూడూరుటవునులో రాకపోకలరద్దీ తగ్గించుటకుగాను, ఇప్పుడు కూలిపోయిన బ్రిడ్జీలకు తూర్పుగా 17 లక్షల ఖర్చుతో 1956 లో 2½ మైళ్ళ పొడవు డైవర్షన్‌రోడ్డు నిర్మించారు. అది పూర్తి అయ్యీకాకముందే, 1960 సంవత్సరంలో, వరదలకు ఆ డైవర్షన్‌రోడ్డు కొంత కొట్టుకపోవడం, కొన్నివంతెనలు కూలిపోవడం జరిగింది. ఈ డైవర్షన్‌రోడ్డు నిర్మిస్తున్నందువల్ల పాతబ్రిడ్జీల పునర్నిర్మాణంగాని, రోడ్డు మరమ్మత్తులవిషయంగాని పట్టించుకోలేదు. ట్రాఫిక్ ప్రారంభంకాకముందే మస్తిష్ఠపాలైన డైవర్షన్‌రోడ్డు పునర్నిర్మాణానికి మరొక పదిలక్షలు పట్టేట్టున్నది.

—కొరవ 6-వ పేజీలో

తక్కువగా
మాట్లాడండి
ఎక్కువగా
పనిజేయండి

అన్నీ సరిక్రొత్త రకాలు!

1. స్పెషల్ బెరిలీజా చీరెలు
2. బెనారస్ చీరెలు
3. రుబియావాయిల్ - స్విస్‌వాయిల్
4. రాణీవాయిల్ - రాజావాయిల్

ఎన్నెన్నో రకాలు - మీరు చూచియుండని రకాలన్నీ తెచ్చియున్నాము – దయచేసి విచ్చేయండి.

లక్ష్మి సిల్కు పేలెస్

చిన్నబజారు (టెలిఫోన్: 226 P. P.) నెల్లూరు

(FIXED RATE)

HOUSE for SALE

Owner residing in Bangalore. House located in Car Street, Ranganayakula peta, Nellore. Rs. 30,000/- or near offer. For particulars Apply:-

B x No. 129,
Zamin Ryot, Nellore

మందులు-సలహా

అన్నట ఇండియాలో మెడిసిన్ ఛాన్స్ - విజయవాడవారి ప్రత్యేక మైన మందులు విక్రయించబడును. రోగపరీక్ష - సంప్ ఉచితము.

కవిరాజ వి పి సరసింహం
నాగవల్లి మెడికల్ స్టోర్సు,
బజారుపిల్లి—నూజివీడు.

పంచాయతి సమితి - కొండపి,

నెల్లూరుజిల్లా.

టెండరు నోటీసు

* * * *

23-11-1962 తేదిన జమీన్‌రైతులో ప్రకటించిన టెండర్లు అంచనాకు తక్కువ కాలపరిమితిని 24-12-62 తేది సాయంత్రం 4 గంటల వరకు పొడిగించబడినది. టెండరు షెడ్యూలు - యితర సమాచారములు పంచాయతి సమితి మేనేజరుగారి నుండి పొందవచ్చును. టెండరు షెడ్యూలు ఒక్కొక్కటి రూ. 4—08 న.పై. చెల్లించి పొందవచ్చును. టెండర్లు 24-12-62 తేది సాయంత్రం 4-30 గంటలకు క్లార్కు వెవలప్‌మెంటు ఆఫీసరుగారికే తెరువబడును.

యం. నరసింహారావు,
క్లార్కు డెవలప్‌మెంటు ఆఫీసరు.
పంచాయతి సమితి, కొండపి.

నందలూరు డి॥ముం॥ కోర్టులో

O. S. 20 of 62 E. P 445 of 62

రైరపురెడ్డి వారాయణరెడ్డి - పాకిక - రాయపరం - రాయదోటి తాలూకా —వాది.

(1) కుమారు వెంకటనారాయణ (2) కుమారు రాజయ్య (మైనరు) తల్లి (వీ-3) (3) కుమారు లక్ష్మమ్మ పురుషోత్తమ్మ, సాక్షి, విధవలబోర్డింగ్ - రాయుడుపేట-సూపరింటెండెంటు-వెల్లూరువిల్లా —ప్రతివాదులు.

1, 2, 3 ప్రతివాదులకు:

ఈ నెంబరులో వాది మీ తాలూకు ప్రాపర్టీని యాంయినకు కోరియుంటున్నాడు. ఇందును గురించి మీకు ఆజ్ఞాపణ వున్నదుకుల పై కోర్టయియుట 7-1-63 తేదిన హాజరై తెలుపుకోవలయును.

—యం. రామిరెడ్డి
వాది అడ్వొకేటు.

నెల్లూరు సబ్ కోర్టులో

E P. No. 23 of 1962

O. S. No. 1 of 1958.

వి. రుక్మిణమ్మ —డిక్రీహోల్డరు.

(8) సుబ్బా నారయ్యవగైరా—ప్రతివాదులు

ఈ నెంబరున వారంకు యిలాకాన 8, 10, 11, 13 & 17 ప్రతివాదులకు యిన్ని పర్యాయములు హేతువుచేతనులు పోయినను జారిచేసుకొనక వ్యవహారాయా వచ చేయుచున్నందున నవరు ప్రతివాదులకు యిస్థియారు మూలకముగా జారీకాగలందులకు గాను 11-1-1963 తేదికి వాయిదా వేయబడియున్నది. గాన నవరు వాయిదా వేరకు ఆజ్ఞాపణలు తెలుపుకొనని వీరిల వర్తమానంలో శిక్షానంద బడునని ఇందుమూలంగా తెల్పడమైనది.

— ఆర్ దశరథరామిరెడ్డి.
డిక్రీహోల్డరు అడ్వొకేటు.

జమీన్‌రైతు

శ్రీ శుభకృత్ మార్గశిర బహుళ
శుక్రవారం 21-12-1962

మన వంతు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఈనెల 27, 28 తేదులలో నెల్లూరు జిల్లాలో పర్యటించబోతున్నారు. వారి పర్యటనోద్దేశం అందరికీ తెలిసినదే

రక్షణనిధి సేకరణలో అన్నిరాష్ట్రాలకంటె ఆంధ్రరాష్ట్రం మొదటబడింది. ఆంధ్ర రాష్ట్రంలో అన్నిజిల్లాలకంటే నెల్లూరుజిల్లా అగ్రస్థానంవున్నది. రాష్ట్రంమీద రక్షణం 3 కోట్ల 50 లక్షల రూపాయలైనా వసూలు జేసి రక్షణనిధికి సమర్పించాలని వారి దీక్ష. ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఇది స్వల్పమొత్తమే. అయినా, ఇవ్వటికి 70 లక్షలుమాత్రమే చేకూరడాన్నిబట్టి, చేరవలసిన గమ్యం యింకెంతదూరాన వుండేది బోధపడుతుంది. అందువల్లనే ముఖ్యమంత్రి ప్రతిజిల్లాకు పరిమితి నిర్ణయించి తానుసూడా స్వయంగా పందరిస్తున్నారు.

నెల్లూరుజిల్లాకు 30 లక్షల రూపాయల పరిమితి నిర్ణయించబడింది. 15 తేదివరకు జిల్లాలోని స్టేట్ బ్యాంకుల ద్వారాగాని, యితరంగాగాని రక్షణనిధికి వచ్చిన మొత్తం రెండు లక్షల రూపాయలు మాత్రమే. నేరుగా ధిల్లీకివంపబడిన విరాళాలు కలిపితే మొత్తం ఎక్కువైతే మూడు లక్షలుంటుంది. 30 లక్షలలో 3 లక్షలు వీసాబిద్దైనది గ్రహించవచ్చు.

గుంటూరుజిల్లా కోటిరూపాయల లక్ష్యాన్ని నిర్ణయించుకున్నది. పశ్చిమ గోదావరి గూడా దానిలో పోటీవడుతున్నది. ఆ జిల్లాలు యిచ్చినంతమాత్రం నెల్లూరు యివ్వలేదా? గుంటూరులో బాగాసుశ్రీమంతులుండవచ్చు. గోదావరిలో ఘరానా రైతులుండవచ్చు. కాని నెల్లూరుజిల్లాలో మైకా మహారాజులులేకపోలేదు. భూస్వాములకు కొరవలేదు. వేతనాల్లో, దాతలలో, త్యాగంలో, తెంపులో వారికంటే నెల్లూరులేమ తినిపోకుందా? మేము అంగీకరించలేము. అలాంటప్పుడు ఆజిల్లాలకంటే నెల్లూరు ఎందుకు వెనుకబడారో?

జిల్లాలో పేద-మధ్యతరగతివారు వ్యవసాయిస్తున్న వేతనాల్లో, త్యాగం అపురూపం. వేసవారిలో ఎంత వైతన్యము, ఎంత వేతనాల్ల



★ ఇండియా - చైనా యుద్ధరంగాన సిరి మావో ప్రవేశం మనకు శుభప్రదం కావచ్చు
★ ట్రాట్‌స్కీ విధానానికి, మావో సేటుంగ్ విధానానికి హస్తిమశకాంతరం!
★ మనం తటస్థనీతిని మార్చుకోవలెనా?

ముఖ్యమైన విశేషాలు గతవారం లోనివి మూడు:- (1) సిరిమావో శాంతి యాత్ర (2) క్రూశ్చెవ్-మావో సంవాదం (3) హారిమన్ ప్రకటన:-

సింహళంలో కలిసిన ఆరు తటస్థ ఆఫ్రో ఆసియా దేశాలు ప్రపంచ శాంతిదారాన్ని తమమీదున వేసుకొని మనకూ-చైనాకూ రేగిన యుద్ధం వ్యాప్తికాకుండా చూచే శాంతి కార్యములో ఏదైనా ఒక విధాన రాజీచేయ వలెనని సంకల్పించినవి. ఇందులో కొన్ని దేశాలు చైనా దురాక్రమణను ఖండించి నవి. కొన్ని తటస్థమాయించినవి. ఇవన్నీ కలిసి పంచసూత్రశషాయంచేసి ఒక ప్రతి పాదనను తయారుచేసి, దానిని ప్రకటించ కుండా, అంతరంగికంగా ఇండియా-చైనా ప్రభుత్వాలకు తెలియచేసి, సర్వసమ్మతం తెల్పవలెనని అవి నిశ్చయించినవి. ఆ ప్రతిపాదనలో ఒక అంశం ఇండియా - చైనాకు మధ్య ఒక నిస్సైనిక మండలం. మనం టిబెట్ ప్రాంతాన్ని తిరిగి వశపరచు కుని, 1947 స్థితికి చేరితే, టిబెట్ అవల అట్టి నిస్సైనికమండలాన్ని వుంచి, ఆ గిరి దాటి చైనాదళాలువస్తే, సర్వప్రపంచ సైనికశక్తివచ్చి దానినెత్తిన దూకేట్లు చేయ గలిగితే మంచిది. చైనా దురాక్రమణకు శాశ్వితబడానికి నిస్సైనికమండల నిర్మా ణం చైనాభూభాగంలోనే జరగవలసి వుం టుంది. అంతేగాని, మన భూభాగాన్ని అట్టి మండలస్థావరంగా చేయడం అవరా ధికి ఉపకారం చేయడమే అవుతుంది.

ఐతే సిరిమావో తనపర్యటలో వాస్తవిక పరిస్థితినిగుర్తించి, మళ్ళీ స్వరాజ్య సమా వేశంగావించి, ఆ సమావేశపు అనుమతితో మరికొన్ని ప్రతిపాదనలు తేగలదు.

ఈలోగా ఈదౌత్యంవలన ఒక ఉప కారం కలుగుతుంది. దురాక్రమణదారుడు ప్రపంచ ప్రజాభిమతంతో నిమిత్తంలేకుండా సాగిపోతాలనని అందుమూలాన హెచ్చరిక అవుతుంది.

అంతవరకుమేలే. కాని ఇద్దరు పోట్లాడు కుంటూవుంటే, అందులో మొదట అన్యా యంగా ఎదటివానిచేత దెబ్బతిన్నవాడు తిరిగి కొంచ పెట్టుమపెట్టు వేయబోతుంటే, అప్పుడొక తీర్పరివచ్చి వాని కోపతినివర్తి వెనక్కు గుంజడం సరియైనపద్ధతికాదు.

సింహళ ప్రధాని విద్యాధికురాలు. అను భవశాలి. ధైర్యలక్ష్మి ఆమెకు సర్వదా తోడైనది. ఇండియావట్ల ఆమెకు ఆదరాభి మానాలుమెండు. నెహ్రూ న్యాయమూర్తి యని తానెరుగనిదికాదు. అందువలన ఇండియా-చైనా యుద్ధరంగాన ఈ మహిళా మణి ప్రవేశం మనకు శుభప్రదమే కాగల దని ఆశించెదము.

• • •

రష్యాకూ చైనాకూ కలహం ముది రింది. క్రూశ్చెవ్-మావో సంవాదంవినండి.

మావో: నీవు అమెరికన్ సామ్రాజ్యవాదు లకు లొంగి, క్యూబానుండి తోకపీకితివి.

క్రూశ్చెవ్: అవునవును, నీవు మహా సామ్రాజ్యవాదవిరోధివి గనుకనే హాంకాం గును అంగ్లేయులచేతుల్లో, మకావోదీవిని పోర్చుగీస్‌వారిచేతుల్లో వుంచినావు.

మావో: నీవు లెనినిజం-మార్క్సిజం మంటగల్పితివి.

క్రూశ్చెవ్: నీవు ట్రాట్‌స్కీ విధానాన్ని అనుసరిస్తున్నావు.

మావో: మాటలతోవింటారా సామ్రాజ్య వాదులు?

—తరువాయి 12-వ పేజీలో

గెరిల్లా విద్య మావో దికాదు
ఇంద్రజిత్తు సృష్టించిన ఈ విద్యను మనం మరచి చైనీయులకు అప్పగించాం!

రానేవచ్చిందికాని యీ చీనా యుద్ధం చిత్తజల్లులవలె విసుగెత్తించి పోతున్నది. రావణాసురుడి కాష్ఠంలాగ ఇంక ఎన్నాళ్లు సాగిపోతుందో! రామాయణంలోని ఇంద్ర జిత్తు, యుద్ధ మర్యాదలను నీటిని జవదాటి, మబ్బుల్లోనుండి మాయల్లోనుండి కంటికి కనుపడకుండ, వంటికి గాసిచెందకుండ శ్రీరామునితో యుద్ధం చేసింది నిజమో అబద్ధమో మనము చూడలేదుకాబట్టి తెలి యదుకాని, కొండల్లోనుండి, అడవుల్లో నుండి, మనకు నవీన ప్రపంచానికి అల వాటులేని ఎత్తులతో పోరుసల్పడం, సన్యా సులవలె మన సైనికులవలె మారువేషాలతో నమిలించి దాడుకున్న మరతుపాకులను ప్రయోగించడంఇంద్రజిత్తుగెరిల్లాయుద్ధాన్ని మరపిస్తున్నది. అసలు గెరిల్లా యుద్ధానికి మూలపురుషుడు చీనా అధినేత, మన అగర్భశత్రువు మావు అని రామాయణం చదువని వాండ్లు అంటుంటారు. ఇంద్రజిత్తే ఈవిద్యను సృష్టించాడేమో. అహింసా యుతమైన బౌద్ధమతం ఎట్లా పుట్టిల్లు వదలి చీనా, బర్మా జపానులకుప్రాకిపోయి, ఎట్లు హింసాయుతమై అక్రమ యుద్ధంగా మారిందో ఇంద్రజిత్తు నేర్పిన పాఠాలుకూడ మనం మరచిపోయి చైనీయులకు అప్ప చెప్పిన పొరపాటును నిన్న నేడు మన భారతప్రధానికి గోచరమైంది. అందువల్లనే ఆయన "త్వరలో మనసైన్యానికికూడ ఈ పోరాటం నేర్పించగలమని" తెలియిచ్చారు. ఇంతకూ మనం ఓడింది శౌర్యపరాపాలు మన సైనికులకు లేకగాదు. ఒక మహా రథికుడు, ఒక అతిరథికుడు, ఒకసర్వసేనా పతి పప్పులోకాలువేసినందువల్ల. జనరల్ కౌల్, సర్వసేనాపతి థాపార్, కృష్ణమీనన్ తిన్నగా పైదొలగి తమ కోరికమైననే రాజీ నామాలను సమర్పించి పదభ్రష్టులైనారు. గత జలసేతుబంధానికి కన్నీటికాలువలను పారించడం ఏమిలాభము? ఎవరికిలాభం?

ఇకపైన యుద్ధం ముగిసిపోవచ్చుననే ఊహకుగూడ ఆధారాలు లేకపోలేదు. ఇట్టి తీరకు హెచ్చరోలది ప్రమాదం జలపడే అవకాశముకూడ మనకు లేకపోలేదు. ఏ మార్గాన్ని అనుసరించడం శ్రేయస్కరమో నిర్ణయించడం అంత సులభమైన రాజకీయ ఎత్తుగడకాదు. మన ప్రధానమంత్రి ఏదో ఒక నిశ్చయానికివచ్చి మనకు అంతగా మంచిగల శ్రేణిలో చేరకూడదాయని కొందరు నాయకులు ఆతుర పడడంకూడ సహజమే. ముక్కుకు సూటిగానుండి కంటక రహితమైన మార్గము సిద్ధముగా

> **నమ్మరాని నవ చైనా**
>
> శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య

నుండగా దారితప్పవలసిన, లేక వంకోదిం చవలసిన అవసరము నెహ్రూగారికి మనకు ఎందుకుంటుంది? ఆక్రమించిన ప్రదేశాన్నికూడ చీనా,తనంతటతానేవదలు కొని, పట్టుకొన్న 1200 ఖైదీలలో సుమారు 500 పైన బేషరత్తుగా వదలిపెట్టి, తాను ప్రయాణపడి తెచ్చుకొన్న మారణ ఆయు ధాలను తానే మోసుకొని మరలిపోయ్యే పరిస్థితి చీనాకు ఏలఏర్పడినదన్న ప్రశ్నకు మనము ఇయ్యగల సమాధానమే పైనంటి హేలనుకూడ తీర్పవచ్చు. ఇదేవిధంగా క్యూబాను లొంగగొట్టుకొని కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కాష్ట్రోద్వారా స్థాపించి అమె రికా ఎదురుగా అటంబాంబు యంత్రాలను ఎంతో వ్యయప్రయాసలతో స్థాపించి కెన్నె డీని బెదిరించుచుండిన సోవియటు రష్యా కూడా 2 మాసాల క్రిందట అమెరికా బెద రింపుకు తలవంచి ఆ దేవిధంగా తన మారణయంత్రాలను తన చేతులతోనే పెక లించి తన యుద్ధనావలమీదనే అమెరికా విమానాల పరీక్షలకు లోబడి రష్యాకు చేర్చుకొన్నది.

పై రెండు సంఘటనలు చీనా, రష్యాలకు తీరని తలవంపులుకావని యెవ్వరు అనుకుని సాహసింపరు. ఈ రెండుదేశాలు ముందుకు పురికినప్పుడు అనా లోచితంగా చేసియుండవు. అప్పటికప్పుడు పూనుకొన్న దండయాత్రలుకావు ఇవి. ఎదటివారు కృతికరించదగిన శత్రువులు కారు. ఈ రెండుసంఘటనలు రెండు మాసాలలోగా జరిగినవి. ఇంతటి అవ మానాన్ని (దౌర్బల్యమే యిందుకు కారణ మైతే) రష్యా, చీనాలకు 8 సంవత్సరాల లోపుగా జరిగియుండలేదు. ఇవుపుడు అంత ముమ్మరంగా ముందుకు నెట్టుకొనిపోవడ ములో ముందుప్రయత్నము లేకపోలేదు. రష్యా 10 వేలమైళ్ళ దూరానవున్న క్యూబా (క్యూబాకు అమెరికాకు 100 మైళ్ళే) ద్వీపానికి సర్వ యుద్ధపరికరాలను చేర్చుకోవలసియుండినది. చీనా 150 మైళ్ళ వెడల్పు, 2500 మైళ్ళ పొడవు, 17 వేల అడుగుల మామూలుఎత్తు కల హిమవన్న గాన్ని లంఘించవలసివచ్చెను. ఈ భగీ రథప్రయత్నాలు దినాలలో, నెలల్లో పరి సమాప్తమయ్యేవికావు. పోనీ మనం ఒక్క చోటనైనా చైనావారిని నెట్టగలిగామాఅంటే అదీలేదు. ఒక్క చీనాసైనికుడుకూడా మనకు ఖైదీగా పట్టుపడలేదు. పైగా 10 వేలమంది మనసైనికులు చీనావద్ద చీనా

—తరువాయి 12-వ పేజీలో

పంటలకు పట్టే చీడలు-తెగుళ్ళను

అమోఘముగా - మితవ్యయంతో సులభముగా నివారించుటకు

MICO

మైకోవారి చీడల-తెగుళ్లమందులను వాడండి

డి. డి. టి. బి. హెచ్. సి., ఎండ్రిన్, క్లోర్‌డేన్, హెప్టాక్లర్ మలాథియాన్, త్రియోడాన్, రాగి మిశ్రమములు, గంధకములకు సంబంధించిన ఔషధప్రయోగాలకు ఈ క్రిందివారితో సంప్రతించండి

ది మైసూర్ ఇన్‌సెక్టిసైడ్స్ కంపెనీ,

31-వి, నార్తుబీచ్‌రోడ్ - మద్రాసు-1.

అశోకా రాయల్ టాల్క్ పౌడర్ డీలక్స్



నూతనోత్సాహాన్ని, దురుల గొలుపు పరి మళాన్ని, వేలాదిసిరి కారులు, పొందదగ్గ వరులు ఈ అపూర్వ మైన రాయల్ టాల్క్ పౌడరుడీలక్స్‌ను ఉప యోగించి, వారి సౌం దర్యమును పెంపొం దించుకొనుచున్నారు.

విజయా కెమికల్సు, 35, క్లైమెన్సుకోర్టు - వరసవాకం - మద్రాసు-7.

స్టాకిస్టు:- రామా ఏజన్సీస్ - నెల్లూరు.

రష్యావలె మొసలికన్నీరు కార్చకుండా, ఆఫ్రోఆసియా రాజ్యాలవలె భయపడకుండ చైనా దురాక్రమణను ఖండించగలిగిన

యుగోస్లావియా నిజమైన భారత నేస్తం

యుగోస్లావియా ఉపాధ్యక్షుడు ఎడ్వర్డు కార్డెల్ సతీసమేతంగా భారతదేశ పర్యట నకు 18 తేదీ ఢిల్లీకి చేరుకున్నారు. వారు తొమ్మిదిరోజులపాటు మన దేశంలో వుంటారు.

చైనా సామ్రాజ్యవాద యుద్ధానికి మనం గురియైన నేడు శ్రీ కార్డెల్‌రాక ప్రత్యేక ప్రాధాన్యతను కలిగివుంటుంది. యుగోస్లా వియా కమ్యూనిస్టు దేశమైనా, స్వతంత్ర విధానాన్ని అనుసరించేదేశం. ప్రపంచ శాంతి విషయంలోను, తాటస్థ్య విధానం లోను ఇండియాకు సన్నిహితమైనదేశం. యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటో మన ప్రధాని శ్రీ నెహ్రూకు అత్యమిత్రుడు; చైనా దురాక్రమణకు గురియైన సమయంలో మనపట్ల సానుభూతి ప్రదర్శించిన న్యాయ దృష్టిగల నాయకుడు.

శ్రీ కార్డెల్, తన గౌరవార్థం భారత ఉపరాష్ట్రపతి శ్రీ జకీర్‌హుసేన్ యిచ్చిన ఒక విందులో వెలిబుచ్చిన అభిప్రాయాలు ఎంతో విలువైనవి, యుగోస్లావియాను మనకు మరింత ఆప్తంచేసేవి అని చెప్ప వలసివుంటుంది. "స్వాతంత్ర్యము,జాతీయ

> **ఈ వారంలో మనదేశం**

అల్పాదివాదంతోగూడిన శాంతినే మేము విలువైనదిగా పరిగణిస్తాము" అని శ్రీ కార్డెల్ అన్నారు. చైనాదురాక్రమణ పంచ శీలసహజీవన సూత్రాలకు విరుద్ధంగా, దీర్ఘకాల ప్రయత్నంతో జరిగినది. వాస్త వంగాఆదిఇండియా,యుగోస్లావియారెండూ విశ్వసించే తాటస్థ్య విధానంమీద దండ యాత్ర"అని గూడా శ్రీ కార్డెల్ వెలిబు చ్చారు. అంటే ఇండియాపై చైనా చేసిన దురాక్రమణ, యుగోస్లావియాపై జరిపిన దురాక్రమణగా భావిస్తున్నామని, కార్డెల్ పరోక్షంగా చెప్పడమే అవుతుంది.

ఇండియాపట్ల రష్యావలె మొసలికన్నీరు కార్చకుండా; ఆఫ్రికా-ఆసియా తటస్థ రాజ్యాలవలెభయపడకుండ, సుస్పష్టన్ని నిర్భయంగా, నిర్మొగమాటంగా ప్రకటించ గలిగిన శ్రీ కార్డెల్ అభినందనీయుడు. వాస్తవికమైన, నిర్మాణాత్మకమైన, శాంతి యుతమైన, తటస్థసహజీవన సూత్రాలతో గూడిన పదేశాంగవిధానాన్ని అనుసరిస్తున్న యుగోస్లావియా ఇండియాకు విలువైన నిజ మైన నేస్తమని చెప్పకతప్పదు.

—తరువాయి 2వ పేజీలో

నార్ల: వారిలోని 'పస' తెలిసినవారికే వారి ఊహలలోని ఉదాత్తతగూడా అవగతమయ్యేది!

నే మరణిస్తే...
రాస్తామంటే
రాస్తాయి కొన్ని
పత్రికలైనా
ప్రముఖుండొక్కడు
పరలోకానికి
పయనించాడని

. . .

నే మరణిస్తే
రాము, నిజంగా
రాను, పోలేలో
రైనా, గిరనీ
అయిదారు నెలలు
తిరుగకముందే
తెలుగు గడ్డపై—

. . .

నే మరణిస్తే
ఏ నాపాటో
ఏ ఎవరోనో
దిక్కుని దీరటి
దీల్చగ పెట్టిన
దీనమునూత్రమే
దిటుగ గుణిస్తను.

. . .

విద్యావేత్తలు, కవులు అయిన పత్రికా సంపాదకులు, ఆంధ్రలో అట్టివారెక్కువమంది లేరు. ఉన్నవారిలో నార్ల వారిదగ్రస్థానం.

పత్రికా సంపాదకులుగ నార్లవారికున్న పేరు, కవిగా ఆంధ్రలో వారికంతలేదు. కారణం వారి కావ్యరచనంపైపు ప్రసిద్ధుల, విమర్శకుల దృష్టి యింతవరకు ప్రసరించకపోవడమే. మొదటినుంచి, నార్ల వారి సంపాదకీయాలపైన నాకెంత గౌరవ మున్నదో, వారి రచనలపైన నాకంతే గౌరవం నెలకొనివున్నది. మూడేళ్ళక్రితం వెల్వడిన 'జగన్నాటకం' అన్న వారి ఖండ కావ్యసంపుటి, ఇటీవల వెల్వడిన "వాస్తవమ్ము నార్లవారి మాట" శతకరచన వారి ప్రతిభకు మచ్చుతునకలు.

మన నవకవులు

"రసిక్"

పత్రికా వ్యాసంగంలో నిరంతరం మగ్గి తేలుతూ, ఊపిరి పీల్చుకోడానికైనా తీరికలేనివారి కలం 'జగన్నాటకం' వంటి ఉత్తమ గేయసంపుటిని ప్రచురించగల్గడం, వారి కావ్యారాధనకు ప్రబల నిదర్శనం.

జగన్నాటకంలో పదిమందిని మెప్పించే గేయాలు చాలా అగుపిస్తాయి. వాటిలో 'స్రావంతి' 'జగన్నాటకం' 'నే మరణిస్తే' 'పిచ్చి ఊహలు' 'శైశవ హృదయం' 'ద్వంద్వాతీతం' అన్నవి నార్లవారి హృదయాన్ని పూర్తిగ ఆవిష్కరించగలవు. అసలు వారి గ్రంథాన్ని మూడే మూడు ముక్కల్లో పాఠక లోకానికి పరిచయం చేస్తారు.

"కవిగా నన్ను మీరు ఈ గేయసంపుటి పరిచయం చేయాలి. అట్టి గేయసంపుటిని పరిచయం చేయడానికి నేనెవరిని"

ఇది అద్భుతమైన పరిచయ వాక్యం. తమ తమ రచనలకు పరిచయ వాక్యం వ్రాయించుకోవాలని సుప్రసిద్ధ రచయితల చుట్టూ కాళ్ళరిగేలా తిరిగి, ఫలితంలేని పొట్టుబడే నవరచయితలందరికీ ఈ ఉక్తి మార్గదర్శకమైనది. నీ రచన నిస్సార రచయితగా పాఠకులకు పరిచయం చెయ్యాలి. దీంట్లో మూడవవాని మాధ్యవర్తిత్వం దేనికి? అదే నార్లవారి అభిప్రాయపడింది. ఇందులోనే వారి వ్యక్తిగతముద్ర స్పష్టంగా గోచరిస్తుంది. వారి రచనలలోనూ ఆ వ్యక్తిత్వమే మనల్ని మెప్పించే మొదటి అంశం. వారి రచనలను చదువుతూవుంటే 'ఎంత సూక్ష్మంగా ఆలోచించగలడితడు. ఎంత లోతుకి వెళ్ళగలడు' అనిపించి తీరుతుంది. తార్కాణం పై నుదహరించిన గేయం.

"నే మరణిస్తే..." (మనలో మాట, ఇది ప్రతిఒక్కరూ వేసుకోదగిన ప్రశ్న) వెనకవున్నాటుండని నార్లవారి జీవితకవిత్వాని ఆలోచనవచ్చింది. ఆ ఆలోచన రావడమే స్వతస్సిద్ధంగా ఊహించగలశక్తి ఆతని కున్నదనడానికి సూచన. పత్రికల్లో ప్రముఖుడొకడు పరలోకానికి పయనించాడన్న వార్త ప్రచురితమౌతుంది. సరే, వారికి, నిత్యజీవితంలో యిది తరచూ తగులుతున్న విషయమే. "తెలుగువారికే తీరనినష్టం" అని వాపోతారు ప్రజలు. ఇది అంతటితోనే ఆగదు. ఎన్నో అంత్యసభలు తెగబారెడు తీర్మానాలు చేస్తాయి కూడాను. స్మారక చిహ్నం స్థాపించాలని పెద్దపెట్టున సన్నాహాలు చేస్తారట. ఇన్ని ప్రచురించి, అంతగానూ వాపోయి, ఎన్నో ప్రతిపాదించి, ఎన్నో స్థాపించి, చివర కైదారునెలలు గడుస్తున్నా మనేసరికి నార్లవారి నామధేయాన్ని కూడా విస్మరిస్తారు ప్రజలు.



కంకణబద్ధులు కావాలోయ్!

*** శ్రీ నారపరెడ్డి ***

మరో ప్రపంచపు మారణమాతలు
చైనామరులా కమ్యూనిస్టులు
అగ్నికిరీటం ధగధగమండగ
శాంతిమునుములను తొలగించారోయ్
నహోదయానముల కసుపించారోయ్॥

నీతికిజాతికి తప్పిన నీచుల
పంచశీలనే వంచనచేసీ
సహజీవనమును సమాధిచేసీ
స్నేహహస్తముల నరికేశారోయ్
మిత్రద్రోహం చేశారోయ్॥

ప్రశాంత భారత పవిత్రభూముల
కసాయిచైనా కమ్యూనిస్టుల
కబంధహస్తం దారలుడాసీ
మారణాస్త్రముల పేల్చిందోయ్
మానవరక్తం పీల్చిందోయ్॥

కమ్యూనిస్టుల కపటవంచనల
పంచశీలలే శిలలైపోయెను
సహజీవనమే బలిపైపోయెను
మానవత్వమే కలవార్చిందోయ్
దానవత్వమే తలయెత్తిందోయ్॥

విముక్తి పేరిట యుద్ధంచేసీ
ప్రజాస్వామ్యముల ధ్వంసంజేసీ
క్రూర నిరంకుశ దారుణపాలన
దానవ వలనల నిర్మిస్తారోయ్
మానవత్వమును హరియిస్తారోయ్॥

శాంతికపోతం కుజానునిలిపి
ఆటంబాంబుల బోకినబడి
శాంతిగీతలను పఠనంచేస్తూ
జనతను వంచన చేస్తుంటారోయ్
జగతికి ద్రోహం చేస్తుంటారోయ్॥

ప్రథమయుద్ధమున రష్యాతెక్కెను
ద్వితీయరణమున చైనాదక్కెను
భారతభూమిని పట్టుటకొరకే
తృతీయయుద్ధం రగిలించారోయ్
యుద్ధమె కమ్యూనిస్టుల ప్రమదోయ్॥

రైతులనెత్తుట తడిపినజెండా
కార్మిక స్వేదపు తడిచినజెండా
నిరంకుశత్వపు నియంతతత్త్వపు
రాక్షసశక్తుల రక్షణలమోయ్
ప్రజాశక్తులకు ప్రాణాంతకమోయ్॥

ఎర్రజావుటా వెర్రెటుకున్నా
వారల వెంతటి కలతలువున్నా
ప్రజాస్వామ్యముల ధ్వంసించుటలో
అందరుఒకటై నిలబడతారోయ్
ముందడుగేనదు కలబడతారోయ్॥

స్వతంత్ర భారత పరిరక్షణలో
ప్రజాభ్యుదయల భారతపుత్రులు
ప్రజాశక్తుల నైరక్యముల
దురాక్రమణముల నెదురించారోయ్
దుష్టశిక్షణకు పయనించారోయ్॥

రక్తంగక్కుచు క్షేత్రంలో
రణరాబందుల మాయలవలలో
అంకరగౌంకక భారతయోధులు
రామలక్ష్మణులవలె నిలిచారోయ్
చైనాకబంధమది కలచారోయ్॥

దేశంనిండా లుకలుకలాడే
దేశద్రోహుల మాతృద్రోహుల
చైనాకబంధు దాసానమూకల
మాయాజాలము ఛేదించాలోయ్
మానవత్వమును కాపాడాలోయ్॥

దేశం రాక్షస దాడికిగురియై
ఆపదకౌగిట చిక్కినవేళ
నరకులందరూ ధరలనుపెంచే
సమాజశత్రుల బయటికి లాగాలోయ్
ప్రమాదకారుల దూరేనోయ్॥

కులమతభేదా లన్నిమరచి
కుచ్ఛిత బుద్ధుల దూరంజేసీ
ఒక్కమనిషిగా ఒక్కమాటగా
దేశంసర్వం నిలవాలోయ్
దీక్షాకంకణబద్ధులు కావాలోయ్॥

స్వదేశరక్షణ స్వధర్మమనుచూ
భారతరక్తం పొంగిపొరలగ
ప్రతినరుడొకడు ప్రళయరుద్రుడై
చైనాదురతల పరిమార్చాలోయ్
స్వతాంత్ర్యద్రోహుల హతమార్చాలోయ్॥

——

ఆరుద్ర మార్గం అనితరసాధ్యం

ఇంతేనా మని షిటీ మనపేరు నిలవదా? మనం మరణించాక కూడా, మనల్నందరూ సంస్మరిస్తూ ఉండిపోగలరని ప్రతిఒక్కరనుకొనేదంతా భ్రమేనా. నిజంగా అది పత్తిభ్రాంతే. కాని, కళాకారుల జీవితాలు మాత్రం వేరు. ఒక ప్రముఖ కవి మరణించాడనుకోండి. ఉదాహరణకు, చింతా దీక్షితులుగార్ని తీసుకోండి. వారి జీవితంనే దివంగతులైంది. ఎంతోమంది ప్రముఖులు వార్ని గూర్చి వ్యాసాలు ప్రచురించారు. అదిచేశా రిదిచేశా రన్నారు. కాని దీక్షితుల వారి ఆత్మ ప్రతిఫలించేది, స్వాంతన పొందేది పర్యంతి సభలలో కాదు, వారి 'శబరి' సృష్టిలో తన్మయతచెంది పాఠకులు కాగల పాఠకులలో, వారి 'లక్కపిడతలు' కొండంత సంబరంతో పాడుకునే పసిహృదయాల్లో—అక్కడ వారి ఆత్మ తొంగిచూచేది. అదే నార్లవారంత మధురంగా సెలవిచ్చింది. 'ఏ నాపాటో, ఏ యెదలోనో ప్రమ్మకొన్న చీకటిని చీల్చగా వెలిగించిన దీపమే నా మనుగడకు సజీవ తార్కాణంగా నిలిచిపోయేదని. అందరికీ తెలిసినవిషయమైనా, ఎంతో లోతుగ, నార్లవారాగేయంలో మానవ నైజాన్ని, కవి సార్థకతని మనస్సుకు పట్టించారు.

భావ విషయాలలో నార్లవారి దీక్షితుల పోకడలు కొన్నిట, శ్రీశ్రీవి కొన్నిట గోచరిస్తాయి. శ్రీశ్రీలోని ఉద్వేగం, దీక్షితులవారి కోమలత్వం, సమపాళ్ళలో సమ్మేళితపరచి వాడుకున్నారు వారు తమ రచనలలో. కాని భావ విషయంకంగా, వారి వ్యక్తిత్వం, మౌలికత సుస్పష్టంగాకన్పించి తీరుతాయి. దీనికి ప్రబల నిదర్శనం వారి 'స్రావంతి' అన్న గేయం:—

"పనగలవానిని పలికించుమరా
ఊహాలకందని ఉదాత్తలోకం"

అలాగే, వారిలోని 'పస' తెలిసినవారికే, వారి ఊహలలోని ఉదాత్తతకూడా అవగతమయ్యేది.

——

ఆరుద్ర

జీవితం రేడియో సెట్టులు
కర్తవిరియల్, కార్యకర్త
కార్యకర్తల ఎత్తా పిరియుల్యున్నా
పికాభిప్రాయం అనేవిద్యుచ్ఛక్తి
లేకపోతే సెట్టు పలకదంటున్నా.

. . .

మగవాడికీవితం ఒక సైకిలు
దానిముందు చక్రానికి బ్రేకుతండ్రి
వెనుకచక్రానికి బ్రేకు భార్య

. . .

ఖరీదైన ఆడవాళ్ళ తళ్ళలు
ఖరీదైన పెంపుడుకుక్కలు

. . .

దేవునికిదరఖాస్తు పెట్టేందుకు
విధ్రపాపరు భాషలు?
అవకాశాల స్టాంపుఫోరాలు
అదృష్టాలరైట్లా పిపిజేని
సిటీబుకింగ్ ఆఫీసేనా
జీవితం?

. . .

అయ్యా మృత్యువుగారూ
పరిస్థితుల పెంకుల తిరగవేయించండి
ఆశయాలధరలు మండిపోతున్నాయి
అర్జెంటుగా తగ్గించండి
దయచేసి తక్కువవారివాళ్ళని
త్యాగాలముగ్గులు పెట్టమనండి

. . .

భగవంతుని అధ్యాశిను
ప్రచురించిన మానవప్రవక్త కావ్యంలో

—కొరవ 10వ పేజీలో

వార్తలు

* 4 లక్షల నష్టానికి గురియైన లేగుంట పాడు: శాసనసభ్యుని పరామర్శ
* తాళ్లపూడి స్కూలునూత్న భవనం: మెట్టా రాజగోపాలరెడ్డిగారి వదాన్యత
* సూళ్లూరుపేట వార్తలు–విశేషాలు

లేగుంటపాడు నష్టం: శాసనసభ్యుని పరామర్శ

గత29వేది గాలివానకు అరటితోటలు పూర్తిగావడిపోయి, శివనష్టానికిగురియైన జనమడుగు,లేగుంటపాడు రైతులను పరామర్శించుటకు శాసన సభ్యులు శ్రీ కోటా రామారెడ్డి 16 వేది లేగుంటపాడు విచ్చేశారు. వారితోగూడా కోవూరు పంచాయతీ అధ్యక్షులు శ్రీ కోమూరు శ్రీనివాసులురెడ్డి గూడా వచ్చారు. వారికి లేగుంటపాడు గ్రామస్థులు స్వాగతమిచ్చారు. శివారెడ్డి గారి మ్యాలు సైన్యం జాతీయ పతాకాలతో సైనికాధివందనం గావించింది.

పంచాయతీఅధ్యక్షులు శ్రీ వెట్టి బలరామ రెడ్డిఇంట్లో ఇష్టాగోష్టి సమావేశం ఏర్పాటు చేయబడింది. జనమడుగురైతులు శ్రీ కోటారెడ్డిగారితో తమ కష్టనష్టాలను విన్నవించుకొన్నారు. శ్రీ కోటారెడ్డిగారు రైతులకు ధైర్యం చెప్పి, ప్రభుత్వం తరపున తగిన సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.

—కొరవ 8 వ పేజీలో



కోవూరు తాలూకా దువ్వూరులో 63 హరిజన కుటుంబాలకు 4½ ఎకరాల ప్రదేశాన్ని జాయింటు కలెక్టరు శ్రీ ఎస్. వి. శంకరన్ ఇంద్ల నివేశనాలకు పంచారు. శ్రీ శంకరన్‌నుండి హరిజన ఉపాధ్యాయుడు ఈదూరు సాలమ్మ పట్టాపుచ్చుకుంటున్నాడు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కొల్లి వెంకట రమణారెడ్డి, తాసిల్దారు శ్రీ బాబూరావు ప్రభృతులుగూడా చిత్రంలో కలరు.

రక్షణనిధి కృషి– సమితి సంఘాల ప్రారంభోత్సవం: ధన కనక ప్రవాహం

ఈక్రింది సమితుల ప్రజా రక్షణ సంఘాల ప్రారంభోత్సవం జరిగినట్లెరిగింది.

తోటపల్లిగూడూరు

తోటపల్లిగూడూరు సమితి ప్రజారక్షణ సంఘ ప్రారంభోత్సవం, 8 వతేది, కలెక్టరు శ్రీ యం. వి. రాజగోపాల్ అధ్యక్షతన జరిగినది. 17 మంది సభ్యులుగా 14 మంది హాజరైనారు.

సమావేశ ప్రారంభంలో సమితి అధ్యక్షులు శ్రీ మెట్టా రాజగోపాలరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు. కలెక్టరుగారు ప్రజారక్షణ సంఘమును ఏర్పరచవలసిన ఆవశ్యకతను వివరించారు. సమితి సభ్యులు శ్రీ మునుపూరు సుందరరామరెడ్డి, శ్రీ సి. వి. శేషారెడ్డి, శ్రీ నాయుడు వీరరాఘవరామరెడ్డి మున్నగువారు ప్రసంగించారు.

వెళ్లారు ఆర్. డి. ఓ. శ్రీ జగదీశన్, కావలి తాసిల్దారు శ్రీ కృష్ణమూర్తి గారలుగూడా హాజరైనారు.

కలెక్టరుగారికి వసూలైన నిధులు రూ 101 లు సంపాదించింది. రక్షణ నిధికి రూ 101 లు సంపాదించింది. రక్షణ సంఘ సభ్యులలో శ్రీమతి మాగంటి కామేశ్వరీదేవి తనవంతుగా రూ 101 లు ఇవ్వడానికి వాగ్దానం చేసింది.

సభ్యులకు శ్రీ రాజగోపాలరెడ్డి అల్పాహార విందునిచ్చారు. —ఎ. వి.

కందుకూరు

కందుకూరు ప్రజారక్షణ సంఘాన్ని కలెక్టరు 10 వేది ప్రారంభించారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి దేశరక్షణకు ప్రతిఒక్కరు చేయగలిగినంత సహాయం చేయాలని వుద్బోధించారు. కలెక్టరుగారు జాతీయపతాకమును ఆవిష్కరించి, రక్షణనిధికింగారుధనమును ప్రదానంచేయవలసిన ఆవశ్యకతను గూర్చి వివరించారు.

రక్షణనిధికి అప్పటికప్పుడు రూ 690 లు చేకూరింది. పంచాయతీ అధ్యక్షుడు, కాంగ్రెసువాది శ్రీ దుట్టవల్లి కాశాకృష్ణయ్య రెండు బంగారుపతకములు బహూకరించారు. కందుకూరు ఆర్. డి. ఓ. శ్రీ నిహోద్.

—కొరవ 11 వ పేజీలో

బెంగాల్ పెకింగ్ భక్తులు!

డాంగేపై తిరుగుబాటు: దేశానికి పెన్నుపోటు: ప్రచ్ఛన్న జీవితాలకు ప్రయత్నాలు

నేటి అత్యవసర పరిస్థితుల్లో కొందరు కమ్యూనిస్టులను కృష్ణ ఇన్న స్థానాలకు పంపడంలో మన ప్రభుత్వాలు ఎంతో వివేకాన్ని, దూరదృష్టిని ప్రదర్శించాయని, తదనంతరం వస్తున్న వార్తలనుబట్టి, చెప్పక తప్పదు. ఈ అరెస్టులే జరగకుండే, ఈ పాటికి దేశంలో పెద్ద పంచమాంగదళ మొకటి తన విద్రోహచర్యలను వుధృతంగా సాగిస్తుండేదని పశ్చిమబెంగాల్ వృత్తాంతం ధృవపరుస్తున్నది.

పశ్చిమబెంగాలు కమ్యూనిస్టు పార్టీలో పెకింగ్‌భక్తులదే మెజారిటీ. డాంగే వర్గమా వున్నదిగాని, అది చాల బలహీనమైనది, పెకింగ్ పక్షపాతులతో ఎదుర్కోలేనిది. అందువల్లనే దానిమాటకు అరాష్ట్ర కమ్యూనిస్టు రాజకీయాలలో విలువ లేకుండా పోయింది.

పశ్చిమ బెంగాలు అధికార కమ్యూనిస్టులు మావోయిజం – చౌ – టియాల అడుగుజాడలలో నడుస్తుండటం ఆశ్చర్యకరమేమీ కాదు. చైనా చేసిన ప్రతి అకృత్యాన్ని సమర్థిస్తూ, చైనా ఎలా చెప్పితే అలా ఆడుతూ, పాడుతూ వచ్చిన వీరు, ఇప్పుడు చైనా భారత సరిహద్దు ప్రశ్నలో కూడా అదే పద్ధతిని అనుసరించారు. చైనా చేసిన ప్రతి అకృత్యాన్ని సమర్థిస్తూ, చైనా ఎలా చెప్పితే అలా ఆడుతూ, పాడుతూ వచ్చిన వీరు, ఇప్పుడు చైనా భారత సరిహద్దు ప్రశ్నలో కూడా అదే పద్ధతిని అనుసరించారు.

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

ముఖ్యమంత్రి కార్యక్రమం

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి నెల్లూరుజిల్లా పర్యటనలో 29 తేది కార్యక్రమం మాత్రం రద్దయినది. 27, 28 తేదుల కార్యక్రమం, ముందు ప్రకటించినట్లు, యథాతథంగా కొనసాగగలదు. 28 తేది కార్యక్రమంలో ఒక్క యల్లాయపాళెం బహిరంగసభ మాత్రం రద్దుచేయబడింది. తక్కినఅన్నిచోట్ల సభలు జరుగగలవు.

ముఖ్యమంత్రితోగూడా ఇద్దరితో పాటుగా విద్యాశాఖామాత్యులు శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారుగూడా పాల్గొంటారు.

28 తేది సా. 4 గంటలకు నెల్లూరు మునిసిపల్ ఆఫీసులో కీ. శే. శ్రీ మహబూబ్ ఖాన్ చాయపటాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించగలరు.

ఆనాటి సాయంకాలం 6 గంటలకు నెల్లూరులో జరుగు బహిరంగసభలో శ్రీ పి. సి., వ్యవసాయమంత్రి శ్రీ అన్నారు బలరామరెడ్డిగారలుగూడా పాల్గొంటారు.

ముఖ్యమంత్రికి సమర్పించదలచిన రక్షణనిధి మొదట మూడు లక్షలుగా నిర్ణయించుకున్నా, యిప్పుడది 7,8 లక్షలకు పెరిగే అవకాశమున్నదని శ్రీ చంద్రశేఖరరెడ్డిగారు చెప్పారు. ఇదిఎంతో పుత్సాహాన్ని కల్గించే విషయం.

ఛేర్మెన్ ఎవరు?

నెల్లూరు మునిసిపల్ ఛేర్మెన్ ఎవరు? శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారికి వేయవలసిన ఈ ప్రశ్నను మావుపేస్తే మేమేమి సమాధానం చెప్పగలము?

రంగంలో ఇద్దరభ్యర్థులున్నారు. ఒకరు-ప్రస్తుతం ఛేర్మెన్ గా వ్యవహరిస్తున్న శ్రీ పేరూరు లక్ష్మణగుప్తగారు; రెండవవారు-మునిసిపల్ పరిపాలనకాలంకొత్తంగా తెలిసిన విద్యావంతుడు శ్రీ పి. వి. సుబ్బారెడ్డి గారు. వీరిరువురూ యిప్పటికి హైదరాబాదుకు ఒక ప్రయాణం పోయివచ్చారు. పోయిన పనిపేరు చేరైనా, చూచుకొని వచ్చిన పనిమాత్రమయింది.

సాధారణంగా యితరచోట్ల అయితే కౌన్సిల్ లో ఎవరికి బలమున్నది అనేప్రశ్న పుదయిస్తుంది. నెల్లూరులో మాత్రం శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు, వారి వర్గము ఎవరిని అభిమానిస్తున్నది అనేది ప్రశ్న. ఇంతవరకు వారిలో ఎవరి భావాలు తెలుసుకునే అవకాశం కలుగలేదు. అందువల్ల కాగల ఛేర్మెన్ ఎవరైనది జోస్యం చెప్పలేము.

శ్రీ పి. వి. సుబ్బారెడ్డిగారు వైస్ ఛేర్మెన్ పదవిని అంగీకరిస్తే సమస్య సులభంగా పరిష్కారమవుతుంది. శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారికిగూడా దిక్కుతీరుతుంది. కాని దానికివారు అంగీకరించే సూచనలులేవు. శ్రీ లక్ష్మణగుప్త, శ్రీ పి. వి. సుబ్బారెడ్డిగారిలలో ఎవరు తమకు ఎక్కువ ఆప్తులో శ్రీ పి. సి. వర్గం తేల్చుకోవలసిన ధర్మసంకట సమస్యయింది. అయితే ఒకరిని తన అభ్యర్థిగా నిర్ణయించి, ఇంకొకరిని తన ఆప్తుడుగానే నిల్పుకోగల రాజకీయ చతురుడు శ్రీ పి.సి. అందువల్ల ఇది వారికి పెద్దసమస్య కాకపోవచ్చు. ఏదైనా రేపు 28 తేది శ్రీ సుబ్బారెడ్డిగారు నెల్లూరుకు వచ్చినపుడుగాని యిది తేలదు.

ఇందులో మూడవ వ్యక్తికి, అందులో బయటివారికి స్థానముంటుందని మేమను కోము. శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు ఇదివరకు ఛేర్మెన్ గా వున్నవారే. ఇప్పుడు వరించబడినా తగినవారే. కాని వారిని పిలవడంగాని, వారు అంగీకరించడంగాని జరుగకపోవచ్చు. అందువల్ల మూడవవ్యక్తి ప్రసక్తికి అవకాశం లేదేమోననిపిస్తుంది- మేము పూహించినంతవరకు.

భూమితనఖా బ్యాంకు

ఐదుమాసాలు అయ్యా కాకముందేకథ అడ్డంతిరిగింది.

ఉభయవర్గాలమధ్య శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారిచే రాజీకుదర్చబడి, జూలై 15 తేది రాష్ట్ర భూమితనఖా బ్యాంకుకు ఏకగ్రీవముగా ఎన్నుకోబడిన శ్రీ వంగల్లు కోదండరామరెడ్డిగారి ప్రాతినిధ్యాన్ని పుపసంహరిస్తూ, ఆస్థానంలో శ్రీ దువ్వూరు బలరామరెడ్డిగారిని ఎన్నుకుంటూ, 10 తేది జరిగిన నెల్లూరు భూమి తనఖాబ్యాంకు డైరెక్టర్ల బోర్డు తీర్మానించింది. ఈ సమావేశానికి హాజరైన ఆరుమంది డైరెక్టర్లలో ఈ పునసంహరణను, క్రొత్తఎన్నికను వ్యతిరేకిస్తూ ఇరువురుసభ్యులుతమఅభిప్రాయంనమోదు చేసారు. ఇది అజెండాలోలేని అంశమని ఆక్షేపించారు.

దీనిపై శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారు, శ్రీ ఆనం వెంకురెడ్డి వగైరాలతో మాట్లాడి తిరుగా శ్రీ కోదండరామరెడ్డినే ఎన్నిక గావించుటకు శ్రీ ఆనం సంజీవరెడ్డిని నెల్లూరుకు పంపడం, శ్రీ సంజీవరెడ్డి శ్రీ వెంకురెడ్డిగారినే హైదరాబాదుకు తీసుకపోయి శ్రీ సుబ్బారెడ్డిగారి సన్నిధిన నిల్పడం జరిగింది. రెండుమూడు రోజుల తర్వాత శ్రీ సుబ్బారెడ్డిగారి నుండి శ్రీ కోదండరామరెడ్డిగారి మనిషికి వచ్చిన సమాధానం "మా తమ్ముడు వినలేదు" అనేది. దానితో శ్రీ సుబ్బారెడ్డిగారి కృషి ముగిసింది.

శ్రీ కోదండరామరెడ్డిగారు నాయుడుపేట భూమితనఖా బ్యాంకునుండి రాష్ట్ర బ్యాంకుకు ప్రతినిధిగా ఎన్నికైనారు. ఈ ఎన్నికగూడా చెల్లకుండాచేయుటకు, వారు రేపు 23 తేది హైదరాబాదులో జరుగు ఎన్నికలో డైరెక్టరుగా పోటీ చేసే అవకాశం లేకుండా చేయుటకుగూడా భగీరథ ప్రయత్నాలు జరుగుతున్నవని వినికిడి. ఈ ప్రయత్నాల సందర్భంలో కొందరు అప్పుడే హైదరాబాదుకు రైలుగూడా ఎక్కినట్లున్నది.

శ్రీ కోదండరామరెడ్డి యిప్పటికిగూడా రాష్ట్ర భూమితనఖాబ్యాంకు అధ్యక్షపదవికు ప్రయత్నిస్తున్నారు. వారికి ఆ పదవిగూడా దక్కనియకుండా చేయుట కే యిప్పుడు ఈ రభసంతాగూడా. శ్రీ దువ్వూరు బలరామరెడ్డిగారుగూడా డైరెక్టరుగా పోటీ చేస్తున్నారని తెలుస్తున్నది. రాష్ట్రమంతటి నుండి వచ్చే 117 మంది ప్రతినిధులు 20 మంది డైరెక్టర్లను ఎన్నుకోవలసి వుంటుంది. ఆ 20 మంది కలసి తర్వాత అధ్యక్షుణ్ణి ఎన్నుకుంటారు. అంతేగాని ఏ జిల్లాకు ఆ జిల్లాగాను.

శ్రీ కోదండరామరెడ్డి ఎన్నికకు తాను పనిచేయగలనని శ్రీ పి. సి. ముందుమాట యిచ్చారట. కాని యిప్పుడు దానికి కాల దోషం పట్టివుంటుందనే భావించవలసి వుంటుంది. ఇదివరకు శ్రీ కోదండరామరెడ్డికి మంచి అవకాశాలున్నవని భావిస్తుండినారు. ఈ మారిన పరిస్థితుల్లో ఎట్లా వుంటుందో చూడవలసి వున్నది. కాని ఆ వర్గంవారిలోమాత్రం చాల విశ్వాసం కనబడుతుంది.

శ్రీ కోదండరామరెడ్డి ఎన్నుకోబడినా, లేక శ్రీ బలరామరెడ్డి ఎన్నుకోబడినా ఒకటే. కాని చెప్పినమాటలు, చేసినవాగ్దానాలు అయిదుమాసాలు కాకముందే తప్పిపోయి వ్యవహరించారంటే, అదీ శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారు స్వయంగాచేసిన రాజీ విషయంలో ఈ విధంగా జరిగిందంటే, ఇందులోనూ శ్రీ పి. సి. నిస్సహాయుడైనారంటే విడ్డూరం కలుగుతున్నది. అయితే ఈవిధంగా మాటతప్పడం రెండవసారి కాబట్టి ఆశ్చర్యంమాత్రం కలుగడంలేదు.

ఏదైనా దీనివల్ల జిల్లాలోసమసిపోయిన వనుకున్న ముఠాస్పర్థలు తిరుగా చెలరేగగలవు. దీనికి బాధ్యులు శ్రీ సుబ్బారెడ్డి వర్గీయులే కాగలరు. కాని ఇలాంటి చైనా దాడికాలంవల్ల చెడ్డపేరుతప్ప ఏమి సాధిస్తారు?

రక్షణనిధి

8 తేదితో అంతమైన వారంలో రూ 8,279-82 లు; 15 తేదితో అంతమైనవారంలో రూ 25,964-32 లు, 22 గ్రాముల బంగారు రక్షణనిధికి చేకూరింది.

అంటే మొదటినుండి ఇప్పటివరకు మొత్తం రూ 2,12,669-07 లు చేకూరిందన్నమాట. బంగారు 2145-99 గ్రాములు (సుమారు 268 సవర్లు).

కలరా: 12 చావులు

నెల్లూరు పట్టణంలో 12 తేది నుండి ఈ రోజువరకు 27మందికికలరా సోకి 5 గురు మరణించారు. చనిపోయిన వారిలో ముగ్గురు కోటమిట్ట, ఒకరు రంగనాయకులపేట, ఒకరు గూడూరుపెద్దప్రాంతంవారు. రామమూర్తి నగర్, చెట్టిగుంటరోడ్డు, సంతపేట, పొగతోట, దాడివారిపిడి, చెంబడితోటలుగూడా కలరాకు గురియైన ప్రాంతాలు.

జిల్లాలు:- నార్తురాజుపాళెంలో 6 గురికి సోకి ఒకరు; మడమనూరులో ఒకరికిసోకి ఒకరు; బ్రాహ్మణక్రాకలో 5 మందికిగా ముగ్గురు; నెల్లూరు బిట్ II లో 5 గురిలో ఇద్దరు - మొత్తం 7 మంది చనిపోయారు. దినన్నూరులో యిద్దరు కలరాకు గురియైనారు.

జనవరి వస్తున్నది. ఈ సంవత్సరం ఆరోగ్యశాఖ అప్రమత్తంగా వుండాలనుటకు ముందే వ్యాపించిన ఈ కలరా కేసులు హెచ్చరిక.

విద్యార్థి ఆత్మహత్య

7 ఫారం పరీక్షతప్పిన అవమానంతో నర్సేపల్లి మోహనరావు (20) అను విద్యార్థి 17 తేదీ నెల్లూరు సౌత్ స్టేషన్ వద్ద గూడ్సుక్రిందపడి ఆత్మహత్య చేసుకున్నాడట.

బ్యాంకిచోరీ

స్టేట్ బ్యాంకిలో పోయిన రూ 4,700 ల చోరీకి సంబంధించి ఆచూకీలేదు. ఎల్.ఐ.సి. ప్యూను గురవయ్యను పోలీస్ వదలివేసింది.

గతవారం ఈ చోరీవార్తలో హెడ్ క్యాషియర్ వద్ద దలాలతోటి డబ్బు యివ్వబడినట్లు పొరపాటున వ్రాయబడింది. ఆయన హెడ్ క్యాషియరుకాదు, మామూలు క్యాషియరేనని పాఠకులు గమనించవలెను.

వివాహం

న్యాయవాది, కార్మిక శ్రేయోవాది శ్రీ సి. వి. నరసింహంగారి కుమారుడు శ్రీ వెంకటేశ్వర్లు బి. ఇ. టి.,-హైదరాబాదు న్యాయవాది శ్రీ కంబంపాటి సత్యనారాయణగారి తనయ సౌభాగ్యవతి సరోజిని ఎం. ఎస్సి. కి 15 తేది తిరుపతిలో వివాహం జరిగిన సందర్భంలో, 17 తేది నెల్లూరు పుర మందిరంలో శ్రీ నరసింహం "రిసెప్షన్" ఏర్పాటుచేసి, అహూతులను కాఫీ పలహారాలతో, చందన తాంబూలాలతో సత్కరించారు.

• • •

శ్రీరామ్ ఏకర్ ఇండస్ట్రీస్ థియేటరు వాచ్ మేన్ కస్తూరి చిన్నా కుమారుడు చిరంజీవి తిరిపాలు వివాహం గత 16 తేది జరిగింది. ఈ వివాహంలో విశేషం, థియేటరు యజమాని, యువకుడు శ్రీ ఎల్. వి. గోపాలరెడ్డి వివాహానికి హాజరై స్వయంగా జరిపించడం ప్రశంసనీయమైన విషయం. తన నౌకరుపట్ల శ్రీ గోపాలరెడ్డి చూపిన ఈ ఆదరణ, వారి కృతజ్ఞతనేగాదు, అందరి అభినందనలకు పాత్రమైనది.

హైవేసు శాఖ

(మొదటి పేజీతరువాయి)

అది పాడుబడి మూలేర్లయినా, ఈనాటికీ అతిగతిలేదు. ఈవిధంగా గత పదేండ్లుగా దేశ అవసరాలకు అతిప్రధానమై, రోజూ వందలాదిబస్సులు లారీలరవాణాకు ఆధారమైన ఈ రోడ్డుదుస్థితిపాలై, సంవత్సరంలో యెన్నోరోజులు రాకపోకలు నిల్చిపోతూ, మితిమీరిన అసౌకర్యాన్ని కల్గిస్తున్నవి.

ప్రస్తుతం కాలిన్సబ్రిడ్జి పడమరగా డైవర్షన్ రోడ్డు నిర్మించబడుతున్నది. రోజూ 4,5 వందలమంది కూలీలు పనిచేస్తున్నారు. ఏటిలో 5 అడుగులనీరు ప్రవహిస్తున్నది. దానికి ఇసుకబస్తాలువేసి, దానిపై 5 హ్యూంపైపులు అమర్చి, దానిపై తాత్కాలికరోడ్డు నిర్మించగలరట. దీనిపొడవు సుమారు ½ ఫర్లాంగు వుండవచ్చు. హైవేసు శాఖ అసిస్టెంటు ఇంజనీరు శ్రీ పి. ఎస్. ఖురేషి, సూపర్ వైజరు శ్రీ పి. వెంకటేశ్వరరావుగారలు దీనిని పర్యవేక్షిస్తున్నారు. హైవేసుశాఖ డివిజనల్ ఇంజనీరు శ్రీ పి. బసవపున్నయ్యగారు బ్రిడ్జికూలిన వెంటనే ఒకసారి చూచారు. 19 తేది సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ పి. నారాయణరావుగారుగూడా వచ్చిచూచారు. ఈ డైవర్షన్ రోడ్డు నిర్మాణం బహుశా 28 తేదికి పూర్తి కావచ్చు.

అప్పయ్యగేటు గూడూరు మధ్యవున్న ఆరు బ్రిడ్జిలు పంచ సంవత్సరాంనాడు నిర్మించినవని, అవిగూడా ఏక్షణంలోనైనా క్రుంగి పోవచ్చునని అంటున్నారు. క్రుంగి పోయినతర్వాత నిద్రలేవడం గాకుండా, ముందుగానే మేలుకొని వీటిని పునర్నిర్మించే ప్రయత్నం చేయవలసిందిగా హైవేసు శాఖను కోరుతున్నాము.

మద్రాసు-కలకత్తా ట్రంకురోడ్డుదుస్థితి దుర్భరంగావున్నది. ఊరోడ్డేగాదు, హైవేసు శాఖక్రిందవున్న ప్రతిరోడ్డుస్థితి యింతే! అదే మద్రాసు రోడ్డుచూస్తే పండ్లువులుస్తుంది. మద్రాసుకు ప్రయాణం చేస్తుంటే ఆంధ్రరాష్ట్రాన్ని దాటి మద్రాసురాష్ట్ర హద్దులలో ప్రవేశించామని చెప్పకుండానే తెలుస్తుంది-రోడ్లతేడావల్ల. నెల్లూరు పట్టణంలో హైవేసుకుచెందిన రోడ్లు ఆంధ్ర హైవేసు శాఖ సమర్థతకు ప్రతిబింబాలు. వ్యయంలో, సిబ్బందిలో, పరికరాల్లో మద్రాసు కంటే ఆంధ్రకేమీ తక్కువలేదు. కాని రోడ్లను అస్తవ్యస్తంగా నిర్వహించడంమాత్రం ఆంధ్ర హైవేసుశాఖది విశిష్టత.

రహదార్లమంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ గారు రోడ్ల విషయంలో; ముఖ్యంగా గూడూరు డైవర్షన్ రోడ్డును పునరుద్ధరించడంలో ప్రత్యేకశ్రద్ధ వహించవలసిందిగా కోరుతున్నాము. మనుబోలు వద్ద కండ్లేరువల్ల తరచు రాకపోకలకు విఘాతం కలుగుతున్నది. కాజ్ వేలు బ్రిడ్జి నిర్మించే అవకాశాలనుగూర్చి పరిశీలించడంగూడా అవసరం. అశ్రద్ధకు, అసమర్థతకు చిహ్నం ఆంధ్రహైవేసుశాఖ అనే అపప్రథను పోగొట్టవలసిందిగా గూడా కోరుతున్నాము.

నెల్లూరు చెరువుక్రింద

మాగాణిభూముల అమ్మకం

-:మంచి అవకాశము:-

నెల్లూరు చెరువుక్రింద వల్లాపుకాలువ మొదటి పొరుగుల. నర్సేపల్లి కాలువను అనుకొని వాగుల్లోవుండే అనమడి చేను అను ఒకే ప్లాటు సుమారు 10 ఎకరముల మాగాణి భూమి విక్రయించబడును. ప్రతి సంవత్సరము రెండుకార్ల పండుతవి.

వాకాటి చంద్రశేఖరరెడ్డి

కొండాయపాళెం (పోస్టు), నెల్లూరు తాలూకా.

For Supply of Sarees & Chints

TENDER NOTICE

Sealed tenders are invited for supply of sarees and chints for the year 62-63 so as to reach the Commissioner Nellore Municipality on or before 4 P. M. on 26-12-62.

Sarees 45" -7 yards 40		coloured	150 Nos.
do	do	white	15 Nos.
Chints (Fast colour)			150 yards.

Tender form and conditions can be had on payment of Rs.2/-in Municipal Treasury accompanied by self addressed postal envelope (0-15 nP.) in case of non residents.

Municipal Office, Nellore. Dated 19-12-62.

—G. Narasimhaswami, Commissioner.

శ్రేయోభివృద్ధి "ధర్మనిధి" లాటరీలు

గొప్పఅవకాశము! తప్పక గెలవండి!! యీ అదృష్టము మీదికావచ్చును!!!

"శ్రీ భగవతి రాఫిల్" (మధ్యప్రదేశ్) } డ్రా తేది 28-1-63 టిక్కెట్టు చందా రూ 1-00

రూ. 50,000 మొ॥ కనీసము రూ. 10/-ల వరకు - 787 ప్రైజులు

ముగింపుతేది 10-1-63 } 4-వ బారాబతి రాఫిల్ టిక్కెట్టు చందా రూ. 1-00 } డ్రా తేది 10-2-63

రూ. 1,10,000 మొ॥ కనీసం రూ. 22/- వరకు 841 ప్రైజులు

ముగింపుతేది 22-2-63 } 14-వ కె. సి. రాఫిల్ టిక్కెట్టు చందా రూ. 1-00 } డ్రా తేది 24-3-63

రూ. 1,25,000 మొ॥ కనీసం రూ. 100/- వరకు 793 ప్రైజులు

ఏజంట్లు ఫ్రీ కాయిన్ టిక్కెట్టులు పుస్తకములు పరస్పరమైనధరతో పొందగలరు

ఆథరైజుడు డిస్ట్రిబ్యూటర్స్ } **N. V. ఆచారి**. ప్రొ॥ శ్రీనివాస్ ట్రేడర్స్ ట్రంకురోడ్డు (టౌనుహాలుఎదుట) నెల్లూరు.



లారీకి పశువుల బలి

15 వ తేది వుదయం గూడూరు కు నాలుగుమైళ్ళ దూరంలో, నెల్లూర్‌పేట వద్ద, ట్రంకురోడ్డుపైన దక్షిణంగా పోతుండిన ఒకలారీ ఒక పశువులమందగుండా దూసుకపోవడంవల్ల 6 పశువులు అప్పటి కప్పుడే మరణించినవి. అందులో ఐదెలు 3. మరొక 20 పశువులు తీవ్ర మైన గాయాలకు గురియైనవని, అందులో నాల్గింటిపరిస్థితి విషమమని తెలుస్తున్నది. ఈ దున్నపోతులవల్ల నష్టం రూ. 2500 లని అంచనావేస్తున్నారు. లారీడ్రైవర్ వహ్యుద్, మహబూబ్ హుస్సేన్‌లను గూడూరు రూరల్ పోలీస్ అరెస్టు చేసింది.

ఈ పశువులు శ్రీ అల్లారెడ్డి శ్యామసుందర రెడ్డిగారివని తెలుస్తున్నది.

లారీ దుర్ఘటనానికి వీలైనంతవరకూ వున్న ప్రత్యక్ష సాక్షి నిదర్శనం

—మా. గూ. వి.

సరిహద్దు సమరం

(మొదటి పేజీ తరువాయి)

దాయకులలో పరిపర్తనవస్తే, రెండు దేశాలసమస్యలు పరిష్కారం గావడం అంతకష్టమేమీగాదు. కాని పశ్చిమ రాష్ట్రాలు మనకిచ్చే నష్టాన్ని దానితో ముడిపెట్టడం న్యాయంకాదని, ప్రమాద కరమని గూడా మనం చెప్పవలసి వుంటుంది.

ఇక రెండింతలవుతున్న మనసైనిక వ్యయాన్ని భరించడం ఎట్లా అనేది మన ప్రభుత్వాన్ని ఆలోచనలో నిమగ్నంచేస్తున్న సమస్య. ప్రణాళికలు అమలుజరపడం మనయుద్ధ ప్రయత్నంలో ఒకభాగమే కాబట్టి, దానిని రద్దుచేయలేము. ప్రధాని చెప్పినట్లు అందులో అనవసరమైనభాగాలు, తక్షణావసరంగాని భాగాలుతీసివేయవచ్చు. ప్రభుత్వవ్యయాన్ని తగ్గించవచ్చు. వ్రణాళికలోని దుబారాను అరికట్టవచ్చు. కాని భారీపరిశ్రమలు, ముఖ్యంగా ఇనుము ఉక్కుపరిశ్రమలమీద యింకా ఎక్కువ ఖర్చుపెట్టవలసిన అవసరం వుండవచ్చు. అంతేగాక వ్యవసాయోత్పత్తులకు గూడా ఎక్కువకేటాయింపు అవసరంగావచ్చు. పొలంలో, ఫ్యాక్టరీలో మనం పాడించే చలికాలమనుష్టే, యుద్ధంలో మనవిజయం అపజయమే వుంటుందనేది గమనించి నప్పటు,చాలాప్రాధాన్యతఅవగతమౌతుంది.

అందువల్లనే యుద్ధవున్ను విరించవలసి వస్తుందని అర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ సూచించారు. ఆనలు ఈ ప్రతిపాదన ఇటీవల జరిగిన జాతీయాభివృద్ధి మండలిలో చర్చకుపచ్చినట్లున్నది. అన్నిరకాల వస్తువులమీదికి 25 వంతులు పెంచవలసిందిగా కాను సూచించినట్లు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కొన్సిల్‌లో చెప్పినట్లు వార్తలు వచ్చినవి. అయితే పెంచనే అది జరగవచ్చునని, ఆచనం మైనపుడు తప్పక విరించబడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. చైనా ప్రమాదాన్ని ఎదుర్కొంగల సమర్థవంతమైన వారు ఆలోచిస్త

పండిత డి. గోపాలాచార్యులవారి

అరుణ

స్త్రీల ఆరోగ్యసౌభాగ్యాలకు

ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు-17

విత్తనపుధాన్యం సప్లయి

శేనగ్లు, గరిశెలు, తెల్లశేనగ్లు P. L. A. 1 మొదలగు విత్తనపు ధాన్యంరకములు అమ్మబడును.

మా వద్ద కొన్న పి విత్తనములు గాని మొలకరానిచో వాపసు తీసుకొందును - వివరములకు:-

హోటలు—అంబికా

పొగతోటసమీపం - నెల్లూరు.

పసిరికలు -

- కామెర్లు

భయపడవనిలేదు

డాక్టరు సి. రామయ్యంగారు, రంగనాయకుల పేట—నెల్లూరు

పెద్దాపురం ప్రిం॥డి॥ము॥ కోర్టులో

O. S. 219 of 59. E. P. 85 of 61

పిసుపాటి విశ్వేశ్వరశాస్త్రి - సాకిన - నెల్లూరు ... —డిక్రీహోల్డరు.

యిలబండి లత్చన్న వగైరాలు - సాకిన - పిరవ —జెడ్జిమెంటు డెటర్స్.

వేలంకావలసిన ఆస్థివివరం:- తూ. గో. జిల్లా పెద్దాపురం తా॥ సామర్లకోట సబు రిజిస్ట్రారులో చేరిన పిరవ గ్రామములో వేలము కావలసిన ఆస్థివివరము:-

1-వలాటు: పట్టా నె 9 రు సర్వే 66/4 రు మెర్క యు 0-20 ట్లు వ. పాట రూ. 600/-

2-వలాటు: సర్వే నె 67 రు యు 3-97 ట్లలో [ద] సైపు యు 2-00 ట్లు వల్లూరి నాగయ్యకు విక్రయించినభూమికాక మిగత యు 1-97 ట్లు. వ. పాట రూ. 9850/-

3-వలాటు:- పట్టా నె 36 రు సర్వే 88 రు మెర్క యు 0-91 ట్లు వ. పాట రు. 3640/-

2-వలాటుకు హద్దులు:- [తూ] మంచే సరసయ్యభూమి [ద] వల్లూరి నాగయ్య భూమి [ప] కాల్వ [ఉ] పుంత. సదరు హద్దులమధ్య 3 ప్రతులుభూములు అందలి నానావిధ ఫలవృక్షములు వగైరాలు సహా పై కోర్టువారిచేత 22-1-63 తేది పగలు 10 గం॥ అగాయతు యీలము కాబడును. పాటపలుకువారు పూర్తి వివరములు డిస్ట్రిక్టు ఆఫీసులోనూ, డిక్రీహోల్డరుఅడ్వకేటు గారిఆఫీసులోనూ తెలుసుకోవలయును.

— క్రొత్తపల్లి సుబ్రహ్మణ్యశర్మ, డి. హో. అడ్వకేటు.

విటా-అశోక

స్త్రీలపాలిటి వరప్రసాదిని

శ్వేతరక్త ప్రదరము - ఋతుశూలలు - ఋతులోపము - నడుమునొప్పి - నిద్రపట్టకుండుట - బలహీనత - మున్నగు గర్భాశయ వ్యాధుల పాలిట్రి టానిక్కుగా పనిచేయును.

6 ఔన్సుల సీసా రూ. 2-50

12 .. రూ. 4-50

సి. ఆర్. గోపాల్,

ట్రంకురోడ్డు—నెల్లూరు.

** పల్లెలు **

(ప.వ శేశీగాటవ)

దువ్వూరు జానకిరామరెడ్డి, పి. రాఘవరెడ్డి ప్రత్యేకంగానూ హాజరైనారు. శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఐదివల తుపాను వల్ల ఏర్పడిన అపార నష్టాన్ని ప్రస్తావించి, దానికి సహాయంగా ఆగ్రామానికి రెండవకారునిప్పించడంలో చేయగలిగినంతకృషి చేసానని, యింకా యింత యెక్కువ సహాయపడుటకు వీలుంటుందో అంత సహాయం చేయగలనని, ఎరువుల పంపకంలోగూడా ఆగ్రామ కోటాను పెట్టింపజేసే సంకల్పంగూడా కలదని వెల్లడించారు.

హఠాత్తుగా సంభవించిన తుపానువల్ల శేగుంటపాడుకు జరిగిన అసాధారణనష్టానికి ఆ రైతాంగానికి గాఢసానుభూతిని తెలియజేస్తూ, శ్రీ రేబాల దశరథరామరెడ్డి, ఆ విషాద వర్తమానాన్ని తాను వార్తా పత్రికలలోచూడాసని, శిస్తురెమిషన్ విషయములోను, రెండవకారు విషయంలోను తన శాయశక్తుల కృషిచేసి సహాయపడ గలనని, ఆనష్టాన్ని ప్రభుత్వదృష్టికి తేగలనని హామీయిచ్చారు.

అంతకుముందు గ్రామరైతాంగం పక్షముగా ప్రజాప్రతినిధులకు ఒక మెమొరాండం సమర్పించబడింది. అరటితోటల వల్ల లక్షలు, అతివృష్టివల్ల 50 వేలు నష్టం జరిగిందని, విపరీతనష్టానికి గురియైన ఆ రైతాంగానికి అన్నివిధాల సహాయపడాలని ఆ నివేదికలో విజ్ఞప్తిచేయబడింది. తేనీటి విందుతో పెద్దలు సత్కరించబడ్డారు.

కవి శివారెడ్డి నాయకులకు ఈ విజ్ఞప్తి చేసారు—

గాలికసురుపల్లి గ్రామరైతాంగాన్ని

వట్టిమాదిపోయి, పంటచేలు

అరటితోట్లు క్లోసు, అదుకో శీనయ్యా!

పొడ్డుకేర్పమమ్ము ఓ దశెయ్యా!

—మా. వి.

సూళ్ళూరుపేట వార్తలు

టి. న్యామతుల్లాసాహెబు, తనను హాజరు కావలసిందిగా గూడూరు డివిజనల్ పంచాయతీ ఆఫీసరు యిచ్చిన నోటీసుకు తాను మనిషిద్వారా జవాబుపంపగా దింది చూపుకొని, తీసుకొనుటకు నిరాకరించారని, తర్వాత దానిని అక్నాలెడ్జిమెంటులో ఎక్స్‌ప్రెస్‌డెలివరీలో పంపగా అప్పుడూ నిరాకరించారని, తన పిటీషను నకలును ఎక్స్‌ప్రెస్‌డెలివరీలో అందుకున్న గూడూరు అసిస్టెంటు కలెక్టరు గత 30 తేది సూళ్ళూరుపేటకు విచ్చేసి, తనను, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును సమ్మజేసి విచారణగావించారని, ఆ విచారణలో డివిజనల్ పంచాయతీ ఆఫీసరుచే నిరాకరించబడిన కవరును తాను అసిస్టెంటు కలెక్టరుకు చూపించానని, వారు యిరుపురు వాదాలను విని, అందరిని సమానంగా చూడవలసిందని, సీడీ ఐంకుకు లైసెన్సు గ్రాంటుచేయవలసిందని, పక్కా మురుగుగుంట నిర్మాణానికిగూడా అనుమతించవలసిందని ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును ఆదేశించారని, పంచాయతీ అధ్యక్షుని వ్యతిరేకవర్గానికి చెందినకారణంగా ఒక్కరిమీద ప్రత్యేకంగా చర్యతీసుకోవడం గాకుండా, ఆక్రమణలన్నిటిని తొలగించవలసిందిగాగూడా అసిస్టెంటు కలెక్టరు సలహాచెప్పారని శ్రీ న్యామతుల్లాసాహెబు తెలియజేస్తున్నారు.

తాను సీడీఐంకు పెట్టుకొనుటకు పంచాయతీ లైసెన్సు నిరాకరించిందని; అందరి మురుగుగుంటలకు అనుమతిస్తూ, గత 30 ఏండ్లుగా వున్న తన మురుగుగుంటను పక్కాగా నిర్మించుకొనుటకు అనుమతి కోరగా నిరాకరించారని, తాను పంచాయతీ అధ్యక్షుని వ్యతిరేకవర్గానికి చెందినందున తనపై కవిధంగా కక్షసాధిస్తున్నారని న్యామతుల్లా తన పిటీషనులో వివరించారు.

ఈ నెల 3 తేదీ ఉదయం గూడూరు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సి. సి. సుబ్బయ్య సూళ్ళూరుపేటకువచ్చి, అక్కడ తన పార్టీవారితో సంప్రదింపులు సాగించి పోయినట్లు తెలుస్తున్నది.

సూళ్ళూరుపేటనుండి శ్రీహరికోటకు రోడ్డుసౌకర్యానికై గత 25 సంవత్సరాల నుండి ఆందోళనజరగడం; రెండేళ్లక్రితం కేంద్ర ప్రభుత్వంలో మంత్రి శ్రీ దతార్ శ్రీహరికోటకు విచ్చేసి, అక్కడపరిస్థితులు చూచి ప్రజలకు హామీయిచ్చిపోవడం, ఆ రోడ్డుకు 12 లక్షల రూపాయలు గ్రాంటు చేయడం; ఇంజనీరింగుశాఖ ఆ రోడ్డును సూళ్ళూరుపేటనుండి రాఘవయ్యపేట, కుదిరి, అతకానితిప్ప, మీజూరు, కొరిడి, పట్టంగు మీదుగా వేయుటకు నిర్ణయించి టెండర్లుగూడా పిలవడం; గతఎన్నికలకు ముందు శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారు ఆ రోడ్డునిర్మాణానికి ప్రారంభోత్సవం జరపడం జరిగింది. కాని ఏకారణంచేతనో ఆ రోడ్డును మొదట నిర్ణయించినప్రకారం గాకుండ కోటపోలూరునుండి దలివేంద్ర, తొగరాముడి మీదుగా గూడూరుతాలూకాలోచేరిన నిడుగుర్తి, అచ్చటనుండి మీజూరుమీదుగా శ్రీహరికోటకు రోడ్డువేయుటకు తిరుగా నిర్ణయించబడి, మరలా టెండర్లు పిలిచినట్లు తెలిసి సూళ్ళూరుపేట, శ్రీహరికోట ప్రజలు చాల ఆందోళనచెందుతున్నారు. క్రొత్తమార్గం దొంకతిరుగుడుగా వుంటుంది. ఈమార్పు యెందుకు తలపెట్టబడిందో తెలియదు. ఏమైనా మొదట నిర్ణయించినమార్గమే అనుకూలమైనది. ప్రభుత్వము ప్రజాభిప్రాయాన్ని గమనించి మొదటినిర్ణయాన్నే ధృవపరచి రోడ్డునిర్మించడం వుత్తమం.

సమితి అధ్యక్షుడు శ్రీ వై. రామకృష్ణారెడ్డి తాసిల్దారు శ్రీ రాఘవయ్యపై పెట్టిన ఒక పిటిషనుపై, జిల్లాకలెక్టరు, గూడూరు అసిస్టెంటు కలెక్టరుగారలు గత 27, 28 తేదులలో సూళ్ళూరుపేటలో విచారణ జరిపారు. విచారణ సమయంలో ఇతరుల నెవ్వరినీ లోనికి రానివ్వలేదు. ఉగ్గుమూడి; అక్కంపేట హరిజనులుగూడా సాక్ష్యం చెప్పినట్లు వినికిడి. వీరు సాక్ష్యంచెప్పడాన్ని బట్టి దీనితో కమ్యూనిస్టులకుగూడ సంబంధమున్నట్లు అనుకొంటున్నారు. అర్జీలో వుదహరించబడినపెద్దరైతులెవరుగూ సాక్ష్యానికి వచ్చినట్లులేదు.

గూడూరు సబ్ కలెక్టరు, పంచాయతీ ఆఫీసరుగారలు 4 తేది గ్రద్దగుంట పంచాయతీ లెక్కలతనిఖీకి పోయారని, కాని అధ్యక్షుడు ముఖం తప్పించారని తెలుస్తున్నది.

వాటంబేడు వాస్తవ్యుడు శ్రీ సోమసుందరరెడ్డి, సూళ్ళూరుపేటసమితి స్థాయిసంఘ సభ్యత్వానికి రాజీనామా యిచ్చినట్లు తెలుస్తున్నది. యిటీవల మంజూరులో ఒక ప్రమసద్దతిలేకుండా సమితి అధికారులు అనుసరిస్తున్న అక్రమ విధానానికి నిరసనగా వారు రాజీనామా యిచ్చారట.

జిల్లాహెల్తాఫీసరు 7 తేది సూళ్ళూరుపేట వచ్చారు. వారిని నేను కలుసుకొని ఒరుకూ పారిశుధ్యాన్నిగూర్చి వివరించాను. హెల్తాఫీసరుగారి ఆదేశంపట్ల కాపోలు, పోలిస్‌స్టేషను ప్రక్కనున్న దుర్గంధభూయిష్టమైన మురికి గుంటలకు మట్టితోలుతున్నారు. —యోగంటి రామలింగం.

మేనకూరు వీడ్కోలు

న్యూక్లస్ సీనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. లింగయ్య వెంకటగిరినుండి బదిలీకాబడిన సందర్భంలో, గత 30 తేది వీడ్కోలు సన్మానంజరిగింది. సభకు మిడిల్‌స్కూలు హెడ్మాస్టరు శ్రీ యం. చలపతిరావుగారు అధ్యక్షతవహించారు. శ్రీయుతులు జి. వీరాస్వామయ్య, ఏ. బెన్ని, ఇ. సుబ్బయ్యగారలు శ్రీ లింగయ్య ఉపాధ్యాయులపట్ల చూపిన ఆదరమునుగూర్చి, వారి సేవలనుగూర్చి ప్రశంసిస్తూ మాట్లాడారు. లింగయ్యగారికి, వారి స్థానంలోవచ్చిన శ్రీ పి. సూర్యనారాయణగారికి, కాటూరు టీచరు శ్రీ టి. స్వామిదాసు వీడ్కోలు—స్వాగతాభినందన పత్రాలు సమర్పించారు. టి. పి. సెంటరుక్లాసు పక్షంగా జ్ఞాపకార్థం శ్రీ లింగయ్యకు వాల్‌క్లైట్ బహూకరించబడింది. జూనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టరు శ్రీ అల్లాడి బాలసుబ్రహ్మణ్యం పుష్పహారం వేసారు. తదనంతరం లింగయ్య, సూర్యనారాయణగారలు తమను గౌరవించిన వుపాధ్యాయులకు ధన్యవాదములు చెప్పారు. —ఇ. ఎస్.

తాళ్ళపూడి భవనం

కోటపల్లి గూడూరు సమితి అధ్యక్షులు శ్రీ మెట్టా రాజగోపాలరెడ్డి తన స్వగ్రామమైన తాళ్ళపూడిలో స్వర్గీయులైన తనతండ్రి చెంచురెడ్డి స్మృతిచిహ్నంగా నిర్మించిన సుందరమైన ప్రాథమిక పాఠశాల భవనానికి, జిల్లాకలెక్టరు శ్రీ రాజగోపాల్ 16 తేది ప్రారంభోత్సవం గావించారు. ఈ భవనానికి ఖర్చయిన 11 వేలలో 3 వేలు సమితి, 2 వేలు పంచాయతీ యిచ్చింది. తక్కిన 6 వేల రూపాయలు శ్రీ రాజగోపాలరెడ్డి భరించారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ వంగల్లు కోదండరామరెడ్డిగారు అధ్యక్షత వహించారు. శాసనసభ్యుడు శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారు పటాలావిష్కరణం గావించారు. శ్రీయుతులు రాజగోపాల్, కోదండరామరెడ్డి, దశరథరామరెడ్డి, పంటపాలెం అధ్యక్షుడు ఖద్దరునియమము, వుదాత్త భావాలుగల పుణ్యాత్ములైన యువకుడు సి. వి. శేషారెడ్డిగారలు శ్రీ రాజగోపాలరెడ్డిగారి ఔదార్యాన్ని కొనియాడుతూ, దేశరక్షణకు సహాయపడవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేసారు. శ్రీ రాజగోపాలరెడ్డి వందనసమర్పణం చేసారు.

భవన ప్రారంభోత్సవానికి యివ్వబడిన రూ 45 లు ఖరీదుజేసే వెండికత్తెరను కలెక్టరు దేశరక్షణ నిధికిగా వేలంవేయగా శ్రీ తక్కవరపు రామచంద్రారెడ్డి రూ 150 లకు పాడారు. తిరుగా కలెక్టరు ఆకత్తెరను అడిగితీసికొని, దానిని ఒక ఫ్రేంలో వుంచి, సందర్భాన్ని వ్రాసి, స్కూలులో వుంచవలసిందిగా కోరారు.

ఆహూతులను, శ్రీ రాజగోపాలరెడ్డి, రెండు స్వీట్లు రెండుకారాలతో కాఫీకి మారు టెంకాయనీళ్లతో సత్కరించారు. —మా. వి.

ఇందుపూరు ఆలయ దుర్వినియోగపు వార్త

5-10-62 తేది 'జమీన్‌రైతు'లో ఇందుపూరు శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన దుర్వినియోగపువార్తలో చనిపోయిన అర్చకుని పేరుతో ఒక్కసాయబడిన అంశాన్నిగూర్చి శ్రీ శ్రీ బాలకోటారెడ్డి పంపినవార్త ప్రకటించబడింది. కాని ఆ అంశంతోగూడా అనేక అంశాలతోచేర్చి కోర్టులో దావావేయబడివున్నట్లు, పిటిసంబంధించి డిపార్టుమెంటల్ విచారణగూడా జరిగివున్నట్లు దేవాలయశాఖ అసిస్టెంటు కమిషనరు శ్రీ నందగోపాలరెడ్డిగారు తెల్పుతున్నారు. దావా వేసినవారిలో తానూ ఒకరైవుండి, ఆ దావా పరిష్కారంకాకముందే, శ్రీ బాలకోటారెడ్డి పత్రికలకు వార్తలు పంపడం విచారకరం. ఇది బాధ్యతగలవారు చేయదగినపనిగాదు. కోర్టు విచారణలో వున్నదనేది తెలియక పైవార్త పొరపాటున ప్రకటించినందుకు చింతిస్తున్నాము. —సం. జ. రై.

పెకింగ్ భక్తులు

(5-వ పేజీ తరువాయి)

ఎక్కడకో పోవాలని తరచు చెప్పు తెప్పించుకుంటుండేవారు. చైనా దాడులను మన దేశంలో మూసివేసినతర్వాత, తాము పత్రికలకు యిక ఏమాత్రం విరాళాలు వసూలుచేయలేమని, ప్రెస్‌ను అమ్మక తప్పదని వారు అన్నారు.

అకస్మాత్తుగా ఈ రాష్ట్రంలో ముఖ్యులైన పెకింగ్ పక్షపాతులు 70 మందిని అరెస్టుగావించడంతో, వారిప్లానులన్నీ విఫలమైపోయినట్లుంది. ఇంతలోగా డాంగే ఈ విషయాలన్నీ తెలుసుకోవడం, తన మాటగా పార్లమెంటు సభ్యుడు గోవిందనాయరును పంపడం, అతడు జాతీయ దృక్పథంగల బెంగాల్ పార్టీవారిని సమావేశపరచడం అందులో క్రొత్త రాష్ట్ర కార్యవర్గం ఏర్పరచబడడం జరిగింది. కాని, క్రొత్తగా ఎన్నుకోబడిన కార్యదర్శి, డాంగే వర్గీయుడు భవానిసేన్ జిల్లాలన్నీ తిరిగి నిరుత్సాహంతో వచ్చినట్లు వార్తలు. అంటే వీరి నాయకత్వాన్ని అంగీకరించే కమ్యూనిస్టులు ఆ రాష్ట్రంలో తక్కువన్నమాట!

జబీపం పెకింగ్ భక్తుల రహస్య సమావేశంగూడా జరిగిందని, రష్యాకుప్రతిగా పెకింగులో మరొక అంతర్జాతీయ కమ్యూనిస్టు కేంద్రం స్థాపన తథ్యమనే నమ్మకానికి వీరు వచ్చారని; కనీసం 15 దేశాల కమ్యూనిస్టుపార్టీలు పెకింగ్ నాయకత్వాన్ని అంగీకరించగలవనేది వీరినమ్మకమనిగూడా తెలుస్తున్నది. పెకింగ్ పంచన చేరే కమ్యూనిస్టుపార్టీలలో ఇండోనీషియాది పెద్దపార్టీ అట!

పెకింగ్ భక్తులు పట్టుబడిన తర్వాత పార్టీ దినపత్రిక 'స్వాధీనత' కు ఏర్పడిన సంపాదకవర్గం, పార్టీ నియమ విషయం దాచిపెట్టినందుకు పాత నాయకత్వాన్ని తీవ్రంగా దుయ్యబట్టింది. పార్టీ, దాని అభిమానులకు పాత నాయకత్వం తీరని ద్రోహం చేసినట్లు ఆ పత్రిక సంపాదకీయాల్లో నూతన నాయకత్వం విమర్శించింది. ఇంతవరకు రాష్ట్రపార్టీ కార్యదర్శిగా వుండిన పెకింగ్ పక్షపాతి ప్రమోదదాస్ గుప్తమీద, కమ్యూనిస్టుపార్టీ సంస్థాపక సభ్యుడు ముజఫర్ అహమ్మద్ మీద క్రమశిక్షణచర్య తీసుకునే సూచనలుగూడా 'స్వాధీనత' సంపాదకీయంలో కనబడుతవి. మొత్తానికి రాష్ట్రపార్టీపైతే డాంగే వర్గం స్వాధీనం చేసుకోగలిగిందిగాని, 17000 మంది సభ్యులలో ఎంతమంది సహకారాన్ని పొందగలదనేది సందేహాస్పదమైన ప్రశ్న. అరెస్టయినవారుపోను, ఈ రాష్ట్రంలో తక్కిన పెకింగ్ భక్తులు ప్రస్తుత్న కీలకాలనే గడిపేట్టున్నది.

కమ్యూనిస్టులలో జాతీయ దృక్పథం గలవారెవరో, విదేశీ దూతలెవరో భగవంతుడికి తెలియవలసిందేగాని, మానవమాత్రులు తెలుసుకోవడం సాధ్యంగాదు. తమ దేశభక్తిని తమ నిజ ప్రవర్తనద్వారా రుజువుచేసుకున్నప్పుడు మాత్రమే వీరిని గూర్చి పునరాలోచించవలసి వుంటుంది.

పంచాంగం

శూన్య మాసము

డిసెంబరు 27 తేది మొదలు 1963 జనవరి 13 తేది వరకు ధనుఃపుష్యమ్, ఇందు వైవాహికాదికార్యములు చేయరాదు.

డిసెంబరు తిథులు

22 శని	ఏకాదశి	రా. 11-18 గం.వ
23 ఆది	ద్వాదశి	రా. 1-02 గం.వ
24 సోమ	త్రయోదశి	రా. 2-31 గం.వ
25 మంగళ	చతుర్దశి	రా. 3-39 గం.వ
26 బుధ	అమావాస్య	తె. 4-18 గం.వ
27 గురు	పుష్య శుద్ధ పాడ్యమి	తె. 4-29 గం.వ
28 శుక్ర	విదియ	తె. 4-08 గం.వ

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

ప్రశ్నోత్తరావళి

షా గులాంమహమ్మద్.

ప్ర: నన్ను అందరూ 'ఘంటసాల' లాగ పాడ్తావే, సినిమాలలో చేర రాదూ అంటారండీ. నాకు అవకాశం ఉంటుందం టారా?

జ: అక్కడ ఘంటసాల ఉండగా, 'లాగా' పాడేవారెందుకూ?

సి. వెంకటేశ్వర రావు, వవ్వేరు

ప్ర: నేను 1956 లో 'జమీన్‌రైతు' పాఠకుడుగా చేరినప్పుడు శ్రీ మల్లార్‌గారు ఈ చిత్రజగత్‌కు విలేఖరిగా ఉంటూ, అద్భుతంగా సందేహాలను పూరించేవారు. తర్వాత శ్రీకంఠంగారు కొలది దినములలో చిరమించారు. అప్పటి నుండీ చప్పగానుండే ఈశీర్షిక మీవద్ద చేరినప్పట్నుంచి తేనియలూరించే జవాబులు గాంచుచున్నాము. మీరు మల్లార్‌గారి వలెనే సినిమా పత్రికలలో పనిచేస్తూ ఈచిత్రజగత్‌కు విలేఖరిగానున్నారా? లేక ప్రత్యేకంగా ఈశీర్షికకే పనిచేస్తున్నారా?

జ. మీ కాంప్లిమెంట్సుకు థాంక్స్. నేను సినిమాపత్రికలకు అనుబంధమైన వ్యక్తి నే! అందులో నే తిరగకపోతే, మీకు వివరాలన్నీ అందించేదెట్లా?

> **ప్రశ్నలను**
> "శారద", 69 లేక్ వ్యూరోడ్, మాంబళం, మద్రాసు-33 కు పంపాలి.
>
> **ప్రశ్నలు**
> చిత్రపరిశ్రమకు సంబంధించి విజ్ఞానదాయకమైనవి, విషయ విజ్ఞానతో కూడినవిగా వుండాలి.

ఎస్. మహబూబ్‌బాషా.

ప్ర: రేలంగిని, రమణారెడ్డిని, బాలకృష్ణను, పేకేటిని, తంగవేలును, బాలినా కరేసు, పద్మనాభంను, చైనావారిపై యుద్ధమునకు పంపితే...?

జ: 'పరమానందయ్య శిష్యులు' గా ఆ యుద్ధంగూడా తయారవుతుంది.

ప్ర: సూర్యకాంతం సినిమాల్లో మాదిరిగా యింట్లో ప్రవర్తిస్తారని నాస్నేహితుడు, కాదని నేనూ...?

జ: ఆమె సినిమాల్లో చేసేది నటన. ఇంటి దగ్గిర అట్లా ఎందుకుంటుంది?

మాలెపాటి సుధాచౌదరి.

ప్ర: మన నిర్మాతలు మాటిమాటికి కలకత్తాకు పరుగెత్తటం! ప్రోత్సాహంలేక రాణించకున్న ఆంధ్రరచయితలు వీరి కళ్ళకు కనిపించడంలేదా?

జ: కలకత్తాలో దొరికేది రెడీమేడ్‌గుడ్స్ కదా!

మహమ్మద్‌బాషా, నెల్లూరు.

ప్ర: చైతన్య చిత్రవారు 'నాగుపడగాలంటే' అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారుకదా? ఆ చిత్రమేమైంది?

జ: నాగుపడగాలంటే వింటెయ్యాలో వారికింకా తెలీలేదు.

యం. వి. రమణ, గూడూరు.

ప్ర: 'గుండమ్మకథ'లో రాజనాలను మోసుకెళ్ళిన రౌడీ, పద్మనాభమన్ని నేను, కాదని నామిత్రుడు వాదించు కుంటున్నాం?

జ: అనవసరంగా వాదించుకోకండి. మీ మిత్రుడే రైట్!

జి. ప్రభాకరరావు, కావలి.

ప్ర: మన నటులలో-పురుషులలో ఎవరు వయసులో పెద్ద? ఎవరు చిన్న? స్త్రీలలోకూడా...?

జ: పురుషుల్లో సి. యస్. ఆర్. పెద్ద. రామకృష్ణ చిన్నవాడు. స్త్రీలలో కన్నాంబ పెద్ద వారంతి చిన్నది.



వాసవీవారి తొలిచిత్రంలో రమణారెడ్డి, సూర్యకాంతం.

కె. హనుమయ్య, ఆదోని.

ప్ర: అక్కినేని నాగేశ్వరరావు తన నివాస స్థలమును హైదరాబాద్‌కు మారుస్తారని వినికిడి. ఎంతవరకూ నిజం?

జ: 'జమీన్‌రైతు'లోని చిత్రజగత్ శీర్షిక సరిగా చదవటంలేదా? చదివింది మరిచేపోయారా?

ప్ర: అన్నపూర్ణావారి చిత్రాలు యిప్పటికి ఎనిమిది అని నేను అయిదు అని నా మిత్రుడు వాదిస్తున్నాడు. దయచేసి సందేహము తీర్చగలరా?

జ: తమిళ వర్షన్‌తోకూడా చేరి యిప్పటికి ఎనిమిది అయినవి!

పేరులేనివ్యక్తి, నెల్లూరు.

ప్ర: మీకు 'జమీన్‌రైతు'కు గల సంబంధమేమి? మీరు సినిమానటి శారదాదేవి గారా?

జ: మీరూ నారూ మధ్య ప్రశ్నలాంటిది 'జమీన్‌రైతు'. ఇక నేను సినిమానటిని గాను.

ఎం. ఎస్. నజీర్‌భాషా, నెల్లూరు

ప్ర: 'రక్త సంబంధం'లో సావిత్రి కుమారుడుగా నటించిన అబ్బాయి ఎవరి కుమారుడో దయచేసి తెల్పుతారా?

జ: వాళ్ళ తండ్రి కొడుకు!

ప్ర: మేము పంపే ప్రశ్నలకు జవాబులిచ్చే వారెవరు?

జ: నేనే.

ప్ర: రాజనాల అడ్రసు చెప్తారా?

జ: టి. ఆర్. రాజకుమారి యింటి వెనుక హబీబుల్లారోడ్, మద్రాసు-17

జి. శ్రీరాములు, నెల్లూరు.

ప్ర: శారదగారు! 'హిందూనేశన్' పత్రిక తమరినిగురించి దుష్ప్రచారము చేస్తూ వుంది. కాని మాకు నమ్మకంలేదు. అందులో నిజానిజాలు తెలుసుకోగోరుచున్నాను. ఒక కళాకారిణిని ఒక పత్రిక అవమానపరుస్తుంటే, నేనొక కళారాధకుడుగా ఆ అవమానాన్ని భరించలేక మీకు వ్రాస్తున్నాను. మీరు నిజం చెప్తారు?

జ: మొదటి విషయం:- నేను సినిమానటి శారదను కాను. రెండోది:- 'హిందూనేశన్' రాతలంటారా అవంతా గాలికబుర్లు. మీలాంటివారు అపత్రికను అనవసరమైన ఊహాగానాలు చేస్తుంటారు.

ఎం. శివరాం, తోటపల్లి.

ప్ర: నాకు రేలంగి, సూర్యకాంతం అడ్రసులు యిస్తారా?

జ. ఐక్యతారకు తారల చిరునామాల పుస్తకాన్ని ప్రకటిస్తున్నారు కొంచెం ఓపికపట్టండి.

షేక్ గౌస్‌భాషా, కనిగిరి.

ప్ర: బాబూమూవీస్‌వారు తీయుచున్న క్రొత్త చిత్రం, పేకథ, నటవర్గం తెల్పుతారా?

జ. ఇంకా పేడే నిర్ణయంకాలేదు కదా కరకర బాషా!

జి. మాధవరావు, గంగవరం.

ప్ర: కుంగోత్రాలు. ఎన్ని కేంద్రాలలో శత దినోత్సవము జరుపుకున్నదండీ?

జ: అయిదారు కేంద్రాలలో నూరురోజులు నడిచింది. కాని ఉత్సవాలు జరుపుకోలేదు.

అబ్దుల్ ఖాదరు, రాపూరు.

ప్ర: మేము పంపే ప్రశ్నలన్నింటికీ మీరు సరియైన జవాబులు తెలుపుతారా?

జ: వివిధానందేమాలు! ఇంతకుముందేమైనా వ్యత్యాసం వచ్చిందా?

"మిస్టర్" నెల్లూరు.

ప్ర: "బాటసారి" చిత్రంలో నాగేశ్వరరావు మద్రాసు వెళ్ళి, అంతా మరచిపోయి జ్ఞాపకశక్తిలేనివాడుగా బాసుమతి గంట్లోవుంటాడు. అలాంటివారికి ఆటి

—తరువ 10 వ పేజీలో

వరలక్ష్మితో అభిప్రాయభేదాలతో వేసిన సెట్టు విధ్వంసం!

'కీలుబొమ్మలు' నిర్మాణానికి కలిగిన విఘాతం

హైదరాబాద్ మూవీస్‌వారు కె. యస్. ప్రకాశ్‌రావు దర్శకత్వాన వాహినీ స్టూడియోలో ఒకచిత్రాన్ని ప్రారంభించి ఇప్పటికి రెండుసెట్టులపైగా పూర్తిచేశారు. ఇటీవలనే మరొకసెట్ వాహినీస్టూడియోలో వేశారు. కాని మొదటినుంచీ నిర్మాతలకు జి. వరలక్ష్మితో భేదాభిప్రాయమేర్పడి, వేసిన ఆ సెట్‌ను 'డిస్‌మాంటిల్' చేసి, షెడ్యూలు కాన్సిల్ చేసుకుని హైదరాబాద్ వెళ్ళిపోయారు.

ఈ 'కీలుబొమ్మలు' చిత్రం మద్రాసు వాహినీస్టూడియోలోనే పూర్తిచేస్తారో, లేక హైదరాబాద్‌లోనే షూటింగ్ జరుపుతారో యింకా తేలలేదు. ఇంతకుముందు వీరు నిర్మించిన 'బల్వారాముడు', 'పెళ్ళికాని పిల్లలు' చిత్రాలు హైదరాబాద్‌లో నిర్మింపబడినవి.

జి. వరలక్ష్మి – గుమ్మడి వధూవరులు

రామినీడు దర్శకత్వాన అనుపమావారి తొలిచిత్రం షూటింగ్ ఈనెల 11 వ తేదీన వాహినీస్టుడియోలో ప్రారంభమైంది. మొదటిసెట్లో కె. వి. ఎస్. శర్మ, జి. వరలక్ష్మి, గుమ్మడి, వై. వి. రాజా పాల్గొన్నారు.

ఈ సెట్లో జి. వరలక్ష్మి పెళ్ళికాని పడుచు. గుమ్మడి పెళ్ళికాని యువకుడు. ఈ యువకుడు ఆ పడుచును చేలగట్టమీద చూచి ప్రేమించి, పెళ్ళిచేసుకుంటానని ఆ పిల్లతండ్రికి కబురంపుతాడు. ఆపిల్లతండ్రి కట్నంయివ్వలేని పరిస్థితిలోవున్నాడని తెలుసుకుని, తనతండ్రికి తెలియకుండా, ఆ కట్నంపైకంకూడా ఆ పెళ్ళికొడుకే చాటుగాయిచ్చి, ఆ అమ్మాయిని పెళ్ళిచేసుకుంటాడు.

> **చిత్రజగత్**
> **'శారద'**

పెద్దవాళ్ళను ఢీకొనబోతున్న "చిట్టితమ్ముడు"

బలవత్తరమైన కథావస్తువుగల రాజలక్ష్మీవారి 'రక్తసంబంధం' ఆంధ్రదేశమంతటా ప్రదర్శింపబడుతోంది. ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు, సావిత్రిల నటన ఎవరెస్టు శిఖరాల నందుకుందని ఆంధ్రమహాజనులంటున్నారు. మొన్న 14 వ తేదీన ఎన్. టి. రామారావు నటించిన 'ఆత్మబంధువు' చిత్రంకూడా విడుదలైంది. ఈ చిత్రం కథకూడా 'సెంటిమెంట్' కోవకు చెందినదే! రామారావుచిత్రానికి రామారావుచిత్రమే పోటీగావెళ్ళింది!! ఈ విడుదలైన రెండుచిత్రాలలో కాస్ట్లీ స్టార్స్ వున్నారుకూడా.

ఈ రెండుచిత్రాలనూ ఢీకొనటానికి బెజ్జ చంద్రశేఖర రెడ్డి, ముంగమూరి సోదరులు నిర్మించిన 'చిట్టితమ్ముడు' చిత్రం ఈనెల 21 వ తేదీన విశాలాంధ్రయాత్ర సాగించబోతున్నారు. 'చిట్టితమ్ముడు' కథ బలవత్తరమైనది. కథానాయకుడు అమాయకుడైన ఒక పిల్లవాడు. దర్శకత్వ బాధ్యతలువహించిన తిలక్ 'చిట్టితమ్ముడు' చిత్రాన్ని అపురూపంగా సృష్టించారని తెలుస్తోంది.

డబ్బింగ్ నిర్మాతలసంఘం


ఈనెల 7 వ తేదీన రాజాకృష్ణఫిలింస్ అధిపతి కుమారస్వామిరెడ్డియారు అధ్యక్షతన డబ్బింగ్ నిర్మాతలంతా జయంతి స్టుడియోలో సమావేశమైనారు. డబ్బింగ్ నిర్మాతలకు పరిశ్రమ యివ్వనందువల్ల కలుగుచున్న బాధలను ఉపన్యాసకులంతా వివరించారు.

—తరువ 10-వ పేజీలో

ఆయిల్ ఇంజను అమ్మబడును

28-29 H. P. విల్యర్ అలర్ డీజ ఆయిల్ యింజను మావద్ద మంచి రన్నింగు కండిషనులో ఉన్నది - విక్రయించబడును.

కూసం దశరథరామిరెడ్డి, శ్రీ ఆంజనేయ రైసుమిల్లు, ఉలవపాడు—(నెల్లూరుజిల్లా)



యలమంచిలి డి॥ ము॥ కోర్టులో

O S. 165 of 61. E.P. 422 of 62

జనపరెడ్డి నన్నమ్మ పురఫ్ చినబుల్లి —డిక్రీహోల్డరు-(వాది.)

బొడ్డపు వెంకనాయుడు డిక్రీదర్మిలా కాలంచేసెను. అతనికి వారసు: 2-వ ప్రతివాది జనపరెడ్డి నన్నాసి పురఫ్ నన్నాసిరావు (మై॥ గా॥) తల్లి యా. లచ్చయ్యమ్మ —జడ్జిమెంటుదెటరు-(ప్రతివాదు.)

— వేలం ప్రకటన —

యీ నెంబరువాదికి 1-వ ప్రతివాదివల్ల రావలసిన యీనెంబరు డిక్రీబాకీ వగైరాలు రాబట్టుకొనుటకుగాను యీదిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పైకోర్టువారివలన 21-1-63 తేదీన పగలు 11 గం॥ లగాయతు సా॥ 5 గం॥ వరకు బహిరంగముగా వేలము కాబడును.

— షెడ్యూలు —

(1) విశాఖపట్నం డిస్ట్రిక్ట యలమంచిలి సబ్ డి॥ యిలాకా పెదపాడు గ్రామం తాలూకు గ॥ జి॥ పట్టం సర్వే 277/2-సి, య 6-66 ట్టులో లేటు 1-వ ప్రతివాదికి క్రయమూలంగా వకలువర్షి య 0-75 ట్లు విరవంపకం భూమికి హద్దు లు:- [తూ] పంటకాలువ [ద] జనపరెడ్డి పాపారావు (పురఫ్) కాక వగైరాల తా॥ భూమి [ప] కాపి నన్నాసి తా॥ భూమి [ఉ] జనపరెడ్డి నన్నమ్మ తా॥ భూమి. యీ హద్దుల మధ్యస్థమైన భూమి కూపవృక్ష జలప్రారంభసహితంగా వేలము కాబడును.

(2) డిటో డి॥ డిటో సబు డి॥ ఇలాకా పెదపాడుగ్రామంలో రాజవీధికి పశ్చిమ శ్రేణిని వున్న యిండ్లున్న [తూ-ప] అడుగ. 4½ లు. [ఉ-ద] అడు గ. 8½ లు. కొల్తలుగల్గినస్థలం 4-వ వార్డులో నెం 125 రులో పెంకుటియిల్లు నివేశనము కు హద్దులు:- [తూ] జనపరెడ్డి అచెయ్య తా॥ కాళీస్థలం [ద] జనపరెడ్డి రాములు తా॥ కాళీజాగా [ప] జనపరెడ్డి నన్నమ్మ పురఫ్ చినబుల్లి తా॥ పెంకుటియిల్లు నివేశనం [ఉ] జనపరెడ్డి పాపారావు పురఫ్ లాక తా॥ యిల్లు. యీ హద్దుల మధ్యస్థమైన పెంకుటియిల్లు నివేశనం. మామూలుమార్గములతో సహా వేలము కాబడును. పై 1, 2 ఐటములయిల్లు, భూమిన్ని 7-7-54 తేదీన తెలగంశెట్టి మంగనాయుడుపేర లేటు 1-వ ప్రతివాది రూ. 2000/- లకు వ్రాయించియిచ్చిన అయివేజా తనఖాపత్రం బాబాకు అసలు వృద్ధులకు లోబర్చి వేలము కాపబడును.

తనఖాకులోబర్చి వాటి కిమ్మతు 3000 రూపాయలు. తనఖాకు లోబర్చి సర్కారు పాటు రూ. 3500/- లు.

—వెల్లి సూర్యారావు - అడ్వకేటు.



నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No. 323 of 1962
S. Os. No. 19 of 1962

పేటూరి నవనీతమ్మ —వాది.
(1) కొలివర్తి సుబ్రహ్మణ్యం వగైరాలు —ప్రతివాదులు.

యీ నెంబరులోని ప్రతివాదుల తాలూకు స్థిరాస్తిని అనగా - నెల్లూరు బాలాజీ నగర్ లోని 22 అంకణములు, 30 చ. అ. గల స్థలమున్నూ, ఇందులోని 2 అంకణముల మిద్దె, వెనుక ముందు వసారాలును రూ. 2400/- లు అడమానముకు లోబడి వర్యారు సాట రూ. 2400/- లతో నెల్లూరు జిల్లాకోర్టు కాంపౌండులో వచ్చే 4-2-63 తేది పగలు 10 గంటలు మొ॥ సాయంత్రం 3 గంటల వరకు యూలము వేయబడును. గనుక ప్రచురించడమైనది.

—సి దేవప్రసాదు, వాది అడ్వొకేటు.

గుంటూరు ప్రిం॥డి॥ము॥ కోర్టులో

S. C. No. 717 of 1962

The Eastern Paints & Chemical Industries, Guntur, represented by its Manager, D. V. Subrahmanyam-Plaintiff(వాది)
పెట్లూరి హనుమంతరావు షరాఫ్ రేపగిరిరావు —ప్రతివాది.

యీ నెంబరువాది ద్రవ్యంకు పరిహారం నిమిత్తం ప్రతివాదిమీద దావా దాఖలుచేయగా నోటీసునిమిత్తం 8-1-63 తేదికి వాయిదా వేసినారుగాన ఆరోజు పగలు 10-30 గంటలకు హైకోర్టుకువచ్చి ఆక్షేపణలున్నయెడల తెలుపుకొనవలసినది. లేనియెడల దిమ్మా యెక్సుపార్టీచేసి వాదిపక్షం డిక్రీ యివ్వబడునని తెలియపరచడమైనది.

—పూదోట కొండయ్య, వాదివకీలు.

బలవర్ధక టానిక్
(బంగారు దేర్పబడినది)
నిస్సత్తువ, శక్తిహీనము, అతిమూత్రమును బాగుచేసి శక్తి మరియు వృద్ధిచేయును.
205 ఔన్సులు రూ.4/-లీటరు 12రూ. 50 ప.
నేషనల్ డ్రగ్ కంపెనీ,
(అధీకృత ఏజంట్లు)
ట్రంకురోడ్డు — నెల్లూరు.

పక్షవాతము - తిమ్మెర్లు - మధుమేహములను
గ్యారంటీగ నెమ్మది చేయబడును.
మాతో సంప్రదించండి.
వైద్యనిపుణులు - కవిరాజ్
కాకర్ల వెంకటప్పయ్య,
పక్షవాతస్పెషలిస్టు
కాకర్లవారివీధి—నెల్లూరు.

మనకు భారమైన బిడ్డలు దేశానికీ భారమే!

పరిమిత కుటుంబావసరాన్ని గుర్తించనివారు ఈనాడు అరుదు. కాని గ్రామసీమలలోకి, అందులో విద్యా విజ్ఞానాలులేనికుటుంబాలలోనికి ఈ సందేశం ఎంతవరకు ప్రాకినదో సందేహమే. ప్రభుత్వ ప్రచారం గూడా ఈ విషయంలో తగినంతగాలేదని చెప్పక తప్పదు. కుటుంబ నియంత్రణానికి సంబంధించిన ప్రభుత్వకృషిఅంతా పల్లెటూళ్లలో కేంద్రీకృతంగావడం అవసరం. అప్పుడే అది సత్ఫలితాలనిస్తుంది. ఈ వారంలో దేశమంతటా కుటుంబనియంత్రణ వారోత్సవం జరిగింది అ సందర్భంలో శ్రీమతి దమయంతీదేవిగారి వ్యాసాన్ని ప్రకటిస్తున్నాము.

— సం. జ. రై.

శ్రీమతి రేబాల దమయంతీదేవి

కుటుంబ నియంత్రణ అనగా కుటుంబాన్ని సక్రమ మార్గములో మంచి పద్ధతులతో సరిదిద్దుకోవటం. అంటే కలిగిన సంతానాన్ని సక్రమ మార్గములో పెంచి యోగ్యమైన భావిభారత పౌరులుగా తయారు చేయుట. దానికిగా ముందు మన బిడ్డలకు పుష్టికరమైన ఆహారము, విద్య, బట్టలు, మంచి వైద్యసహాయము కావాలి.

ఈనాడు మానవకోటి ఎదుర్కొంటున్న అతి ప్రధానమైన సమస్యలలో జనాభా సమస్య ఒకటి. ఈ ప్రపంచ జనాభా క్రీ.శ. 1492 నాటికి సుమారు 38½ కోట్లుగా లెక్కించబడినది. అదే 1940 నాటికి 214½ కోట్లు అయింది. 1960 నాటికి 300కోట్లు పైబడినది. అంటే జనాభా మొదట్లో ఒకకోటి వరకు పెరుగుటకు లక్షఏండ్లు పడితే కాలంగడిచేకొలది చాలా తక్కువవ్యవధిలో ఎక్కువ పెరుగుదల వచ్చింది. ఇటీవల 20 ఏండ్లలో 100 కోట్లు పెరిగింది. ఈ లెక్కలప్రకారం ఈ శతాబ్దం గడిచేనాటికి మనిషికి ఒక్కొక్కనికి చదరపు గజం కంటే స్థలంలేకపోవచ్చు. మనమ్ము లు క్రిక్కిరిసిపోయి ఓక్తిడివల్లనూ తాము విడిచే బొగ్గుపులుసుగాలి ఎక్కువై ఊపిరాడక మరణించే ప్రమాదంకూడా ఏర్పడుతుంది. ఇలాంటివి అనుకుంటేనే భయంకరము. కనుక జనాభాను అదుపులో పెట్టవలసిన విధి మనపైనున్నది.

తర్వాత ముఖ్యమైనది ఆహారసమస్య. దీనివిషయం మనకందరకూ తెలిసినదే. మనము ఉత్పత్తిచేసే ఆహారము ఇప్పుడే మనకు చాలక అమెరికా మొదలైనరాజ్యాల నుండి దిగుమతి చేసుకుంటున్నాము. ప్రీగా ఎంతో ఇస్తున్నారు. ఆహారసమస్యే వైరియులను మనమీద దురాక్రమణ చేయించినది. కనుక శాస్త్ర పద్ధతులలో కుటుంబాన్ని పరిమితము చేసుకొని తద్వారా జనాభా పెరుగుదలను అరికట్టవలసిన బాధ్యత మన అందరికీ తప్పదు.

దేశం ఎలా ప్రణాళికలను వేసికుంటూ ముందుకు పోతుందో అలా మనముకూడా మనకుటుంబానికికూడా ప్రణాళిక వేసుకోవాలి. అలా వేసుకొనేటప్పుడు మన ఆదాయం ఎంతో? మన ఆరోగ్యం ఏలాగున్నది? ప్రత్యేకించి వంశపారంపర్యంగా వచ్చే జబ్బులను దృష్టిలో వుంచుకోవాలి. ఇవి ఆలోచించి మనకు పుట్టబోయే సంతానాన్ని అదుపులో వుంచుకోవాలి. ఇంకొక విషయం. సంతానాన్ని కనేయోగ్యత యున్న ప్పుడు కాన్పుకు, కాన్పుకుమధ్య వ్యవధి తగినంతగావుండాలి. లేకపోతే తల్లి ఆరోగ్యము కోల్పోవటం, బిడ్డ బలహీనముగా పుట్టటం జరుగుతుంది. స్త్రీ ఈవిషయంలో గట్టిపట్టుపట్టవలసివుంది. బిడ్డను సుమారు 10 నెలలు గర్భంలో పోషించాలి, మరలా సుమారు1సంవము తన పాలతో పెంచాలి. కనుక 3 సంవత్సరాల వ్యవధి వుండుట ఉత్తమం. అలాకానిచో బలహీనత, దానితో కోపం విసుగు ఎక్కువై తన ఆనంద గృహ సీమను నరకంగాతయారవుతుంది.

ఇక కుటుంబ ఆర్థికస్థితి. దీనివిషయం ఆలోచించి తల్లిదండ్రులు ఎంతమంది పిల్లలకు మంచి ఉన్నతవిద్య నేర్పించగలరో, బలవర్ధకమైన ఆహారాన్ని వైద్యసహాయాన్ని ఇవ్వగలరో ఆలోచించాలి. బాలికలైన ఎంతమంది ఆడబిడ్డలను తాము కొనగలరో ఆలోచించాలి. దురదృష్టము వలన తమకేవిధమైనకీడుగలిగినా ఇతరులదయాదాక్షిణ్యాలమీద ఆధారపడవలసిన దుస్థితి నుంచి తప్పించగలరో ఆలోచించాలి. పిల్లలను కనడం నరదాకాదు. మనకు పుట్టబోయే ప్రతిశిశువును ఆనందంగా ఉత్సాహంగా ఆహ్వానించేటట్లుండాలి. మనకే భారమైన బిడ్డలు దేశానికికూడా భారం. వీటి అన్నిటిదృష్ట్యా మన సంతానాన్ని పరిమితం చేసుకోవాలి.

వీటికితోడు గృహము, విద్య, వైద్యము దుస్తులు, వివాహములు, శుభకార్యములు మొదలైన వెన్నో వున్నవి. పై చెప్పిన వన్నీ దృష్టిలో వుంచుకొనవలసిన పవిత్ర బాధ్యత ప్రతి పౌరునకూగలదు. తమ వ్యబుద్ధితో తమ కుటుంబ నియంత్రణతో మనదేశాన్ని ప్రణాళికనూ విజయవంతం చేయుప్రార్థన. ప్రతి కుటుంబ సౌఖ్యసంతోషాలే దేశసౌభాగ్య చిహ్నం కనుక అందరం కుటుంబ నియంత్రణ అనుసరించడం అవసరం.

నవ కవులు

(1-వ పేజీ కొనసాగింపు)

లెక్కలేని అద్భుతవ్యాల్ని
ఇక్కడమానవుడే దిద్దుకోవాలి
యుగపురుషులు ప్రపూపురీదర్లు
జగత్ కావ్యాన్ని సరిదిద్దినా
పరిస్థితుల కంపోజిటర్లు
కరక్షన్ చేయడానికి సైపులుకేవు

• • •

నవ్యసాహిత్యంతో కనుమాత్రం పరిచయమున్నా, ఈ కవిత్వం 'సినీవాలి' లోనిదని, తత్కర్త సినీకవి ఆరుద్ర అని పడితలు పట్టేయగలరు. ఆరుద్ర అసలు పేరు భాగవతుల శంకరశాస్త్రి, ఆరుద్ర శ్రీశ్రీకి సాహితీ బంధువేకాక, స్వయాన మేనల్లుడుకూడ.

సినీవాలికృతికర్త జగ్గయ్య పరిభాషలో 'నవ్యకవిత్వానికి దయాగలా, అక్షరతుపాకీతో పేరుఆరుద్ర'. కాటూరి,వారిమాటలలో "ఆరుద్ర అపురూపమైన" కవి. ఆరుద్రను గూర్చిన యీరెండు స్టేట్ మెంట్సు నూటికి నూరుపాళ్ళువాస్తవమైనవి.

ఆరుద్రకు సాహితీ విషయంగా, మేనమామ పోలికలాస్తే రాలేదు. శ్రీశ్రీకి గల పరిమిత శబ్ద శక్తి ఆరుద్ర కలవడలేదు. కాని, వ్యంగ్యపూర్వకమైన శబ్దవైచిత్రి ఆరుద్రలో పాదుకొంది. శ్రీశ్రీ కవిత్వాన్ని మెచ్చుకుంటూనే, మన్నిస్తూనే, అమార్గాన్ని తానేమాత్రం అవలంబించకుండా, ఇది వస్తు తనది (ముఖ్యంగా ఉపయోగ Metaphors) అని చెప్పుకోదగ్గ ఒక



దేశభక్తి ఆవేశపరవగా రక్తదానమొనర్చుటకు ఢిల్లీ రక్తస్వీకరణ కేంద్రంవద్ద చేరిన కాలేజి విద్యార్థినులు.

ప్రాశ్త్రలోవను మలచుకొంటూ వెళ్ళాడు. దానికి నేను Technical poetry అని పేరిడుతున్నాను.

"టెక్నికల్ పొయిట్రీ" అంటే మొదట చెప్పదలచుకొన్న భావమే విచిత్రమైనది, వినూత్నమైనది గావడం, చెప్పినభాష, అప్టుడేట్ గా, అతినాజుగ్గా వుండటం.

భార్యాభర్తలను బంధివ్రాలతో పోల్చడం విన్నాంగాని, యిదేమబ్బురం రేడియోసెట్టుకి కావలసినఏరియలు, వరియబ్బాసిటితో పోలుస్తున్నాడు కవి. పైగా ఆ సెట్టు పలకడానికి, ఏకాభిప్రాయమనే విద్యుచ్ఛక్తి కావాలంటాడు. అంతటితో వదలడు. ఆమె టపర్చు చాల అద్భుతంగా ప్రోలాంగ్ చేస్తాడు. ఆనక్తివున్నవారు 'సినీవాలి' చదువుకోమని మనవి. జీవితాన్ని సైక్కిల్ తోనూ, పిటబుకింగ్ ఆఫీసుతోనూ పోలుస్తున్నాడు. ఇవెక్కడి ఊహలు? ఎవడిఉద్దండుడు. తనకు కావలసిన పామ్యాలను సమకాలికములు, అతిసామాన్యములు, దైనందికములు అగు విషయాలనుండి కవి ఏరుకోవాలంటే ఎంత లోకజ్ఞానం, మేధస్సావుండాలి చెప్పండి? మనంనిత్యం చూచే విషయాలు, శాస్త్రపరికరాలుకూడా కవిత్వంలోకి, కవిత్వానికి లోటురానీకుండా దొర్లిస్తున్నాడంటే, అబ్బురపడాల్సిన విషయంగదూ? మనభావాలు, కవితాసామగ్రి మారాలి. మారేది, మార్పించేది కవిత్వమన్నారు శ్రీశ్రీ. బాలచక్రవ, పాతవాసన గొడుతున్న ఆ ఉపమానాలనే, ఆపోకడనే మనం మళ్ళీమళ్ళీ ఉపయోగించవలసిన పని ఏమున్నది? [మీరేచెప్పండి, ఎన్నాళ్లని చంద్రుడు అందమైన అమ్మాయిల ముఖాలకు ఉపమానవస్తువుగా వుంటాడు. చంద్రుడికిన్నాళ్ళ విసుగేస్తుందేమో?] అందుకే ఆరుద్ర లేవదీసిన యీ ఉద్యమం, మనల్ని అంత ఆకర్షించేది. ఎవరూచేయలేనిపని ఆరుద్ర చేయగల్గుతున్నాడు. చేసి చూపెడుతున్నాడు.

ఆరుద్రచేతిలో భగవంతుడు ప్రెస్ ప్రొప్రయిటరయినాడు. యుగపురుషులు ప్రూఫ్ రీడర్లయినారు. సృష్టి అద్యాపీసయింది. పరిస్థితులు కంపోజిటర్లయినవి. ఖరీదైన ఆడవాళ్ళవస్త్రాలు ఖరీదైన పెంపుడు కుక్కలయ్యారు. ధార్మ్య సూర్యరావు కాగితం కార్యయినాడు. శ్రమంతుల ఐశ్వర్యం ప్రవాహంకాగా, బంధువుల ధరాస్తులు ఉపనదులౌతున్నాయి. నగరంలో యోయిని నరకంలో ఆమనిబంది. అతని భాషలో ఆంగ్లశబ్దాలు దొలంకపోతే, అచ్చ తెనుగుపదాలమల్లే అయ్యాయి. ఈ విషయంలో ఆరుద్రమార్గం 'అనితరసాధ్యం' అనుకుంటా.

జగ్గయ్య చదివిచూచిన ఆరుద్రలోని అద్భుత 'సినీవాలి'లోమటుకు కన్పిస్తుం. కాని, కాటూరివారు పేర్కొన్న "అపురూప"శబ్దం సమంజసపూర్వకంగా తోస్తుంది. అయితే, ఆరుద్రలో ఆర్ద్రత లేకపోలేదు. అలాననంటే, "సిరిమేఘాలలో గాలికెరటాలలో" అన్నపాట విన్నవారెవరూ ఊరుకోరని నాకుతెలుసు.

ఆరుద్ర అదృష్టవంతుడు. తాను స్వయంగా అపురూపమైన కవిత్వాన్ని సృష్టిస్తున్నాడు. తన మేనమామ సాక్షాత్తు శ్రీశ్రీ. ఇక తనఅర్ధాంగికూడ సాహిత్యంలో పేరొందిన వ్యక్తి.

శ్రీశ్రీ తర్వాత వచ్చినవారిలో, శ్రీశ్రీ పథనే కాదు, ఇలాకూడా నవ్యకవితా ధోరణి మళ్ళించవచ్చని నిరూపించినవాడు ఆరుద్ర.

చిత్రజగత్

(9వ పేజీ కొనసాగింపు)

సమావేశమైన నటీనటులందరూ సర్వ సభ్యసమావేశంగా పరిగణింపబడి, కార్య నిర్వాహకవర్గాన్ని ఎన్నుకున్నారు. కుమారస్వామిరెడ్డియార్ అధ్యక్షుడుగా, డి. ఎల్. నారాయణ ఉపాధ్యక్షుడుగా, కన్నయ్య కోశాధికారిగా, ములుకుట్ల సుబ్రహ్మణ్యం, వెంకట్రామన్ లు కార్యదర్శులుగా ఎన్నుకోబడ్డారు. జాయింట్ చీఫ్ కంట్రోలర్ కు ఒక మెమొరాండంను సమర్పించుటకు తీర్మానించుకున్నారు.

హిందీలో గుండమ్మ కథ

తెలుగులో విజయవంతంగా ప్రదర్శింపబడిన విజయవారి 'గుండమ్మకథ'చిత్రాన్ని, వారు హిందీలోకూడా నిర్మించడానికి సర్వసన్నాహాలు చేశారు. హిందీచిత్ర రంగంలో పేరు సంపాదించుకుంటున్న దర్శకుడు తాతినేని ప్రకాశరావు ఈ హిందీ చిత్రానికి దర్శకుడుగా నియమించబడ్డారు. ఈ హిందీ చిత్రాన్ని నెలరోజుల్లో పూర్తి చేయడానికి సన్నాహాలు చేసినట్లుగా నాగిరెడ్డిగారు వెల్లడించారు.

విజయవారు ఇంతకుముందు 'మిస్సమ్మ' చిత్రాన్నికూడా హిందీలో నిర్మించడానికిసన్నాహాలుచేశారు. వర్షిస్కు, రచయితలు మొదలైనవారందరికీ అడ్వాన్సులుగాక దాదాపు లక్షరూపాయలు ఖర్చు చేశారు. తుదకు, ఆ ప్రోగ్రాంను విరమించుకొని, ఎ. వి. ఎం. వారికి ఆ చిత్రాన్ని యిచ్చేశారు. ఈసారైన నాగిరెడ్డిగారు విజయవారి విజయపతాకాన్ని ఉత్తర దేశంలో కూడా ఎగిరేట్లు చేస్తారని ఆశిస్తాము.

ప్రశ్నోత్తరావళి

(9-వ పేజీకొనసాగింపు)

వరకు బాపుమతినే యెలా స్మరిస్తూవుంతగలరు.

జ: నాగేశ్వరరావు ధరించిన ఆ పాత్ర స్వభావం జ్ఞాపకశక్తిలేనివాడుగాకాదు, పరధ్యానంలో వుండేవాడని మాత్రమే. ఈసారి ఆచిత్రం మీఊరువస్తే మళ్ళీ ఒకసారి చూడండి.

అమెరికా సాయం 2173 కోట్లు!

రక్షణ పరికరాలకుగాక, దేశాభివృద్ధికిగా అమెరికా భారతదేశానికి చేసిన సహాయం మొత్తం విలువ 2173 కోట్ల రూపాయలు. ఇదిగాక ప్రామెస్టులు వస్త్రాలకు 65 కోట్లు యిచ్చివున్నది.

— —

జిల్లా నలుమూలలనుండి రక్షణనిధికి ధనప్రవాహం

(5 వ పేజీ తరువాయి)

వెంకటరామయ్య, ఆళ్ళ య్యనాయుడు, శ్రీ సి. కోటయ్య, శ్రీ కాకాణి కోటయ్య గారలు తలా ఒక ఉంగరం యిచ్చారు.

కావలి

కావలి రక్షణసమితి ప్రథమసమావేశం 4 తేది కలెక్టరుచేత ప్రారంభించబడింది. జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర రెడ్డిగూడా పాల్గొన్నారు. న్యాయవాది శ్రీ వనువర్తి సత్యనారాయణ, లెక్చరరు శ్రీ కె. మాధవరావు, జిల్లా పౌరసంబంధాధికారి శ్రీ యం. రామరెడ్డిగారలు ప్రసంగించారు. సమితి అధ్యక్షుడు శ్రీ వేమిరెడ్డి అయ్యపరెడ్డి వందనసమర్పణం గావించారు.

అప్పటికప్పుడే రక్షణనిధికి రూ 948-50 లు వసూలైంది. విస్తరణాధికారి శ్రీ జి. వెంకటశేషయ్య ఒక వుంగరం యిచ్చారు. ఆరవతరగతి అమ్మాయి చిరంజీవి యం. ప్రభావతి తన రెండు రింగులను బహూకరించింది. సూపర్‌వైజర్ శ్రీ కె. ఓబులరెడ్డి తన చేతిగడియారాన్ని సమర్పించారు. శ్రీ వేమిరెడ్డి అయ్యపరెడ్డి, శ్రీ జి. శ్రీనివాసులుగారలు మనసైనికుల కొరకు చెరిఒకసిగరెట్ డబ్బా, దొమటిప్పు యిచ్చారు.

కలెక్టరుకు, జిల్లాపరిషత్తు అధ్యక్షునికి వేసిన పూలమాలలు రూ 126 లు సంపాదించాయి.

బుచ్చిరెడ్డిపాళెం

17 తేది వుదయం శ్రీ రాజగోపాల్ గారి ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, దొడ్ల లక్ష్మి నరసారెడ్డిగారలు ప్రసంగించారు.

సభలో రక్షణనిధికి మేనకూరు శ్రీనివాసులురెడ్డి రూ 1116 ల విరాళాన్ని ప్రకటించారు. శ్రీయుతులు నెల్లూరు వెంకటరెడ్డి, పెంచలరెడ్డిగారలు తలా రూ 116 యిచ్చారు. గ్రామసౌకర్య బల్లి హనుమంతయ్య రూ 25, వి. వెంకటశేషయ్య రూ. 15 లు సమర్పించారు.

శ్రీయుతులు జి. పిచ్చయ్య, బి. రామచంద్రారెడ్డి, అల్లం రోశయ్య, బొప్పనబాడు కోదండరామరెడ్డి, వి. లక్ష్మయ్యగారలు వుంగరాల రూపంలో కనకవర్షం కురిపించారు.

శ్రీ దొడ్ల లక్ష్మినరసారెడ్డిగారు మన జవాన్లకు ఒక సిగరెట్ డబ్బా ప్రెజెంట్ చేశారు.

సభలో వేయబడిన పూలమాలను శ్రీ దామవరపు వెంకటరమణయ్యచౌదరి రూ. 50 లకు కొన్నారు. శ్రీ అల్లం చిన్నయ్య రక్షణనిధికిచ్చిన 5 అడుగుల అరటిపండ్ల గెలను శ్రీ కోటంరెడ్డి హరిహరరెడ్డి రూ. 50 లకు స్వీకరించారు.

ఆత్మకూరు

17 తేది సాయంకాలం ఆత్మకూరు సమితి ప్రజారక్షణ సంఘ ప్రారంభోత్సవం జరిగింది. సమితి అధ్యక్షుడు శ్రీ గంగవరపు తిరుపతినాయుడుగారు హాజరయ్యారు.

శ్రీ వాయుగుండ్ల చెంచురామయ్య రూ 116 లు, ఒక సిగరెట్ టిన్ను; సమితి కార్యాలయ గుమాస్తా శ్రీ పి. లక్ష్మారెడ్డి తన చేతిగడియారాన్ని; వి. అమరనాథ, జి. సూర్యనారాయణ తమ వుంగరాలను; సమితి అధ్యక్షుడు శ్రీ తిరుపతినాయుడు, బి. డి. ఓ. శ్రీ కె. శ్రీనివాసరావుగారలు చెరిఒక సిగరెట్ టిన్ను మాతృదేశరక్షణకు సమర్పించారు.

నిధి సేకరణ

నెల్లూరుజిల్లాలో రక్షణనిధి సేకరణకు సంబంధించి, దాతలపేర్లు, వారిచ్చే విరాళాలు అధికారయుతంగా పత్రికలకు అందచేయబడటంలేదు. అందువల్ల మాకు నేరుగా తెలియచేయబడుతున్న విరాళాలు, దాతల పేర్లు మాత్రం యివ్వగలుగుతున్నాము. దీనిని పాఠకులు గమనించవలెను.

చంద్రశేఖరరెడ్డి బృందం వసూళ్లు

పరిషత్తు అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర రెడ్డి, కోట-సూళ్లూరుపేట సమితి అధ్యక్షులు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వై. రామకృష్ణారెడ్డిగారలు వసూలు జేసిన విరాళాలు—

> ## దేశభక్తి కిల్లీ
> ## రూ. 2-50
>
> కనిగిరి గవర్నమెంటు ట్రెయినింగ్‌స్కూలు విద్యార్థులు 15 తేదిరైనా దురాక్రమణను నిరసిస్తూ, దేశరక్షణకు హెచ్చిలు కదలిస్తూ, గొప్ప పూరేగింపు జరిపారు. కొద్ది సేపటిలో రూ 463-50 లు చేకూరింది. దేశరక్షణకు సేకరించబడిన వస్తువులను వేలం వేయగా కిళ్ళీ రూ 2-50; కోడిగ్రుడ్డు రూ 6-50; జిలేబిచుట్ట రూ 7-50లకు చేతులం మీద ఎగిరిపోయినవి. హెడ్మాస్టరు శ్రీ వి.శ్రీనివాసరావు, పిఇ్యంప్లోడర్ శ్రీ ఆర్. వెంకటరత్నం ప్రభృతులు ఈ వుత్సవాన్ని నడిపారు.
>
> మిడిలిస్కూలు విద్యార్థినులు గూడా టపుజాలో నిధిసేకరణకు తిరుగుతున్నారు. —వై. వంగయ్య

శేశవరం గ్రామసేవకుని ద్వారా రూ 38-50; ఈశ్వరవాక హెడ్మాస్టరు ద్వారా 19-70; కిడ్డారెడ్డి జయరామరెడ్డి (వండ్లూరు) 116; తిరుమూరు బలరామరెడ్డి (వండ్లూరు) 116; సూళ్లూరుపేట హైస్కూలు హైస్కూల్బు 51.

కోట పోలూరు:- బద్దెపూడి వెంకట నారాయణరెడ్డి రూ 116, బద్దెపూడి వెంకట కృష్ణారెడ్డి 58, తనమాల నారాయణరెడ్డి 116, కనుమూరు బలరామరెడ్డి 25, ముప్పారెడ్డి వెంకటసుబ్బారెడ్డి 201, పుచ్చలపల్లి వెంకురెడ్డి 50, అరూరు రామసుబ్బారెడ్డి 10, వి. నారాయణరావు 25, నారపరెడ్డి సుబ్బరామరెడ్డి 116, కాశీభట్ల వెంకట్రామయ్యశాస్త్రి 10, వేలూరు ఆదినారాయణరెడ్డి 25, బద్దెపూడి చంగారెడ్డి 58, పత్తిపాటి సుబ్బరామయ్య 58, చిప్పగుంట ప్రకాశరావు 58, ఉపాధ్యాయుల ద్వారా 58-

జి. నారాయణరెడ్డి (గరగ్గుంట) 58, కె. రామలింగారెడ్డి (అత్తలవరం) 25, ఆరంబాకం ముత్తురామపిళ్ళె (ఆరంబాకం) 116; జి. వి. రాధాకృష్ణయ్య (పెరియమెట్టు) 10; కె. వి. ఎస్. శర్మ (రామాపురం) 10; దొడ్డి పీరస్వామి (మన్నారుపోలూరు) 25; అంకగుండాల, చేనిగుంట గ్రామస్తులు 348; ఎం. వెంకటేశ్వరరావు (సూళ్లూరుపేట) 500; శ్రీదనమల్లి టీచరు ద్వారా 10; కొండూరు టీచరుద్వారా 35; అక్కంపేట టీచరు ద్వారా 10; సూళ్లూరుపేట సమితి అధ్యక్షునిద్వారా 200; పాములమిట్ట టీచరుద్వారా 38; వడపర్రు టీచరుద్వారా 20; అక్కంపేట గ్రామ సేవకునిద్వారా 10; వాటంబేడు టీచరుద్వారా 20; తల్లంపాడు టీచరుద్వారా 30; కల్లూరు టీచరుద్వారా 14-25 లు; సూళ్లూరుపేట సమితి పాఠశాల 60; కడలూరు టీచరుద్వారా 10; రామయ్యపేట ఉపాధ్యాయులు 10; గోపాల్‌రెడ్డిపాళెం టీచరుద్వారా 10; నెల్లిమిట్ట అగ్రహారం టీచరుద్వారా 40; దువ్వూరు జయరామరెడ్డిద్వారా మల్లవల్లి గ్రామస్తులు 500; వల్లేటి సుందరరామానాయుడు (యాకసిరి) 116; యం. పుల్లారెడ్డి (కోట) 300; లంక గోపాలరెడ్డి (కోట) 116; వెంకటేశ్వరప్యాలెస్ (వెంకటగిరి) 1001.

ఊడ:- ఎ. వి. కృష్ణయ్య 25, పి. చెంచురామయ్య 20, కె. రామలింగారెడ్డి 50, ఎ.జె. లోకనాథంశెట్టి 15, మిడిలిస్కూలు సిబ్బంది 20.

కోటసమితిలో మరొక బంగారుజల్లు

కోటసమితిలో రక్షణనిధికి మరొక బంగారు జల్లు కురుస్తున్నది. 17 తేది వరకు జరిగిన వసూళ్ల వివరం—

కోట:- ముంగర కృష్ణమ్మ మంగళసూత్రం, ముంగర వెంకటరత్నమ్మ ముక్కుపుడక, నల్లపరెడ్డి శ్రీలక్ష్మమ్మ 2 కమ్మలు, బమ్మి వెంకటరమణయ్య 1 వుంగరం; మహిళాసంఘం రూ 79;

చిలమత్తూరు:- చిల్లకూరు మనోరమ, చిల్లకూరు రాజమ్మ, దువ్వూరు లలితమ్మ, తలా ఒకవుంగరం; దువ్వూరు శారదమ్మ, దువ్వూరు చెంచుకృష్ణమ్మ-చెరిఒక బంగారుగాజు.

మల్లంపట్టు బుజ్జమ్మ (కూచిపాడపాళెం), పేమూరు కృష్ణారెడ్డి (తిన్నెలపూడి), అనయమున్నాడి వెంకటరత్నంనాయుడు (దుగరాజపట్నం)-తలాఒక వుంగరం.

మద్దాళి:- వల్లేటి చినగోపాలనాయుడు, జి. సుందరరామానాయుడు, వేమసాని చంగమనాయుడు- తలాఒక వుంగరం.

అరవపాళెం:- బింగారెడ్డి జగన్నాథరెడ్డి, బింగారెడ్డి బాలకృష్ణారెడ్డి-చెరిఒక వుంగరం.

సి. అప్పపూర్ణమ్మ (చిట్టమూరు) 2 జత కుచ్చులు; పెళ్లేటి సుబ్బమ్మ (అలమలపాటూరు) ఒక వుంగరం; ఉదయగిరి పీరరాఘవవెంకటశేషాచార్యులు (గూడలి) 400; కొత్తపాళెం హైస్కూలు 1400; బేరెడ్డి కృష్ణారెడ్డి (విశ్వనాథపురాగహారం) 35; చిల్లకూరు చెంచురామగోపాలరెడ్డి వసూళ్ల 454.



తన బంగారునగలన్నిటిని దేశరక్షణకు సమర్పిస్తున్న శ్రీమతి ఇందిరాగాంధి

సిలమ్మ - తలా ఒక గాజు; డి. సుబ్బమ్మ 2 గాజులు; కె. కృష్ణారెడ్డి 2 వుంగరాలు; కె. శివకోటమ్మ, సి. నిర్మలమ్మ, వి. రమణమ్మ, వి. సులోచనమ్మ – తలా ఒక వుంగరం.

విడవలూరు:- అడపాల సుందరమ్మ, అడపాల వెంకటసుబ్బమ్మ, మద్దూరు లక్ష్మమ్మ, వై. ఈశ్వరమ్మ-తలాఒక వుంగరం; శేషాల అచ్చమ్మ ఒకగాజు, ఒక వుంగరం; పి. వెంకటసుబ్బమ్మ ఒక నెక్లెస్; వై. సుబ్బమ్మ రెండు కమ్మలు.

ముదివర్తి:- ఎస్. అన్నార్ ఒక వుంగరం; పి. కృష్ణమ్మ ఒక ముక్కర; ఏ. సుబ్బమ్మ ఒక ముక్కుపుడక; దేవిరెడ్డి సులోచనమ్మ 2 గాజులు.

పెమ్మారెడ్డిపాళెం:- కె. శ్రీదేవమ్మ 2 గాజులు, ఒక దండ.

దుర్గాయపాళెం:- యం. సుందరమ్మ, బి. ఇందిరమ్మ, కె. పద్మావతి, కె. ఇందిరమ్మ-తలా ఒక కమ్మ; యం. వెంకురెడ్డి

ముదివర్తి:- డి. సుబ్బారెడ్డి రూ1001, డి. దశరథరామరెడ్డి 300; వి. సుందరరామరెడ్డి 300; కొండూరు కృష్ణారెడ్డి 75; మన్ని రామరెడ్డి 25; తిక్కవరపు చంద్రారెడ్డి 25; తిక్కవరపు సుబ్బారెడ్డి 25; అడపాల రమణారెడ్డి 5; కాటు సుందరరామరెడ్డి 75; చిల్లకూరు రమణారెడ్డి 25; కొడూరు సుందరరామరెడ్డి 75; మన్నిమాల సుబ్బారెడ్డి 5; నూనెళ్ల శేషాచలం 25; చిరవెళ్ల పీరయ్య 10; తిక్కవరపు దశరథరామరెడ్డి 15; అడపాల కోటారెడ్డి 2; ఉప్పలపర్తి రమణారెడ్డి 25; దేవిరెడ్డి వనజాక్షమ్మ 5; వలగాని నరసారెడ్డి 25; కాటంరెడ్డి శంకరరెడ్డి 15; కొండవీటి రామకృష్ణయ్య 25; పెనమల్లి రాధాకృష్ణారెడ్డి 25; ఎల్. గోపాలరెడ్డి 116; ఉదయ్యూరు శ్రీనివాసులురెడ్డి 10; దోరం ఓబయ్య వగైరా చెలికహరిజనులు 116; స్కూలు టీచర్లు, పిల్లలు 38-78; అన్నత్రి

సేకరణలో కోట కోవూరుల పోటాపోటీ

శ్రీ గోపాలకృష్ణారెడ్డి రైఫిల్ బహూకృతి

మాజీశాసనసభ్యుడు శ్రీ పెళ్లేటి గోపాలకృష్ణారెడ్డి తన ఆరు గుండ్ల రైఫిల్‌ను దేశరక్షణకు సమర్పించారు. ఇదివరలో శ్రీ నల్లపరెడ్డి బాలకృష్ణారెడ్డిగారు ఒక రైఫిల్ బహూకరించిన విషయం పాఠకులకు తెలిసిందే.

రైఫిళ్ల, బంగారంలో కోటసమితిదే అగ్రస్థానం.

కోవూరు సమితి

సమితి అధ్యక్షుడు శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డి రక్షణనిధిసేకరణలో నిద్రాహారాలు మానివేస్తున్నారు. లక్ష లక్ష్యాన్ని చేరుటకు నిర్విరామంగా పనిచేస్తున్నారు. ఈ సమితిలో ఇప్పటికి జరిగిన వసూళ్లు—

పాత వంగల్లు:- కొండూరు రామసుబ్బమ్మ ఒక గాజు; కొండూరు పద్మావతమ్మ ఒక వుంగరం.

చెర్లోపాళెం:- వేమా రెడ్డి కృష్ణారెడ్డి ఒకవుంగరం; నాగిరెడ్డి రాజేశ్వరమ్మ ఒక లాకెట్; కోడూరు యశోదమ్మ ఒక దండ; పరిదిరెడ్డి రమణమ్మ ఒక గాజు; వి. కాంతమ్మ 2 గాజులు.

మోపేగుంట:- దేవళ్ళ పిచ్చమ్మ 2 గాజులు; దేవళ్ళ కులశమ్మ 8గాజులు;ఒక వుంగరం, ఒక నెక్లెసు; దేవళ్ళ జానకమ్మ, శకుంతలమ్మ చెరిఒక గాజు; వై. ఆదినారాయణరెడ్డి, వి. కోదండరామరెడ్డి, యం. మస్తానమ్మ- తలా ఒక వుంగరం; కె. సులోచనమ్మ, కె. బుజ్జమ్మ, కె. ఒక వుంగరం; కె. యల్. నారాయణరెడ్డి ఒక వుంగరం; కె. ప్రభావతి ముక్కుపుడక; యం. సులోచన ఒక కమ్మ; కమలమ్మ (టీచరు) 2 కమ్మలు; డి. శేషమ్మ (టీచరు) ముక్కుపుడక.

మానేగుంటపాడు:- పి. పద్మావతమ్మ ఒకదండ; పి. శారదమ్మ ఒక డాలరు; ఒక వుంగరం; పి. సరోజనమ్మ డాలరు, తోటి దండ; శేబాల సువర్ణమ్మ 2 గాజులు; ఇ. సుజాతమ్మ 2 కమ్మలు.

కోవూరుసమితిలో శేధనరూపంగా వచ్చిన విరాళాలు—

సిబ్బంది 20; కోఆపరేటివ్ స్టాఫ్ సభ్యులు 58; కాటు శేషారెడ్డి 50; మన్ని శేషాద్రిరెడ్డి 116; పోయిపాటి వెంకమనాయుడు 50; వి. జయరామయ్యశెట్టి 25; చెన్నారెడ్డి అన్నారెడ్డి 25; బవ్వేలు వెంకురెడ్డి 25.

గుండాలమ్మపాళెం:- చిడ్డారెడ్డి వెంకటసుబ్బారెడ్డి 500; మారంరెడ్డి రాధాకృష్ణారెడ్డి 500; మారంరెడ్డి వెంకటసుబ్బారెడ్డి రూ. 116 లు.

కొత్తవంగల్లు:- బత్ శ్రీదేవమ్మ 25; దక్కా చినరామయ్య 116; దక్కా బుచ్చి

—తరువాత 7 వ పేజీలో

7th ఫారం, P. U. C., మార్చి పరీక్షలకు

అన్ని సబ్జక్టులు, అన్ని గ్రూపులలో అత్యుత్తమ శిక్షణకై

SPECIAL SHORT TERM GOURSE

REDUCED FEES!

గత పరీక్షా ఫలితములు 75%

బాలికలకు ప్రత్యేక తరగతులు జరుగుచున్నవి. త్వరగా చేరవచ్చును.

S.S.L.C, మెట్రిక్, 2 నుండి 6 ఫారములకు

అనుభవముతో కూడిన ఉత్తమ శిక్షణ!

ముఖ్యముగా ఇంగ్లీషు - లెక్కలు - సైన్సులకు ప్రత్యేక శ్రద్ధ!

శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజి,

51, అచారివీధి - నెల్లూరు (స్థా: 1950)

ఎ. శ్రీనివాసరావు (డైరెక్టరు)   ఓ. వెంకయ్య, M. A., (ప్రిన్సిపాల్)

నమ్మరానివచైనా

(3 వ పేజీ తరువాయి)

వారివ్యూహంలో చిక్కకొని నెమ్మదిగా దాదాపు అందరు బైటబడ్డారు. చీనావారు 1131 మంది ఖైదీలతోనే తృప్తిపడ్డారు కాని పుద్దేశించియుంటే హెచ్చుమందిని కూడ పట్టుకొనుచుకొనియుండవచ్చు. అందువల్లనే ఎంత మసిపూసి మారేడుకాయ చేయబోయినప్పటికి దురాక్రమణ చేసింది ఇండియాఅన్న చీనాఅబద్ధాన్ని కమ్యూనిష్టులే నమ్మలేరు. మనమే ముందుమిగిలి దురాక్రమణచేసియుంటే ఒక్క ఖైదీనైనా మనం పట్టుకొనియుండవలెగదా!

చీనా మనపైకి వండెత్తివచ్చినపుడు వారికి అనుకూలమైన దిగువ పరిస్థితులు హెచ్చుగా వుండినవి.

(1) "సర్వంపు వడగనిడను కప్పవనిండిన విధాన" వుండుటకు మారుగా చీనా మనకు ఎన్నడు కీడుచేయదని, కమ్యూనిష్టుదేశమైనందున మనతో స్నేహితాన్నిపాటించే రష్యా, ఉత్తరవియత్నాం, తూర్పుజర్మనీ, యుగోస్లావియాలను ప్రతిఘటించి మనపైకి రాబోదని, మనంకూడ సోషలిజాన్ని చేపట్టి భూమిపరిమితి వగైరా చట్టాలను చేసినందున, ఇండియా కమ్యూనిస్టు నాగసర్పములకు పాలుపోసి పెంచుచున్నందున, మనకు చీనావారికి భేదాభేదవనియమ్మి దీర్ఘనిద్రలో అదమరచియుంటిమి.

(2) పై అభిప్రాయాలను నమ్మకాలను కలిగి చీటికిమాటికి అమెరికా, ఇంగ్లండులపై విరుచుకొనిపడుచు, చీలునకుమించిన అనుకూలవైఖరిని రష్యా, చీనాలయెడల కనువరుచుతు కృష్ణమీనన్‌ను యుద్ధమంత్రిగా నియమించుకొంటిమి.

(3) మన సైనికపటాలాలలో హెచ్చుభాగాన్ని పాకిస్తాన్‌తో యుద్ధం తటస్థించగలదన్న నమ్మకంతో ఆ సరిహద్దులలోనే నిలిపి చీనా సరిహద్దును నామమాత్రంగా రక్షపరచుకొంటిమి.

(4) మన సైనికులకు, మాటిమాటికి తోటాలు విగింపుకోనవసరము లేకయే పేలుచుండు మరతుపాకులు ఇతర నవీన యుద్ధపరికరములు లేకుండెను.

(5) మనదేశములోని ఒక లక్షకు మించిన కమ్యూనిస్టువిద్రోహులతో 1956 నుండి ఇండియానుఆక్రమించే ఏర్పాట్లను చర్చించుకొనుచుండిరి. అనేకసార్లు తమ దేశపటాలను మార్చుకొనుచు అట్టిమార్పులను రష్యాచేత అంగీకరింపజేసుకొనుచు 1914 ఒడంబడిక ననుసరించి మన స్వాధీనానుభవములోవున్న భాగాలనుకూడ తమవిగానే ఆ పటములలో చూపుకొనుచుండిరి.

(6) తమ కమ్యూనిస్టు ప్రభుత్వం చీనాలో ఏర్పాటుఅయిన 10 సంవత్సరాలనుండి మనసైనికపద్మమునకు అడ్డముగా నుండిన హిమాలయపర్వతాలను, అందలి కాలిదార్లను, లోయలను, శిఖరాగ్రములను అతి నిపుణతతో పరిశీలించి కొంతరస్తాలను వేసుకొని, మంచుచలిబాధను అలవరుచుకొని, పర్వతయుద్ధాలకు ఆరోహణ అవరోహణలను నేర్చుకొని, శిబిరాలను యేర్పరుచుకొని ఓటుకొక్కగానే పైకి వురుకుటకు సంసిద్ధులైయుండిరి. మనం గోపుకుకుంకుమపెట్టి పేత పున్నజాల్జిపట్లు మంచుకొండలను పార్వతీపరమేశ్వర్ల నిరంతర నివాసముగా పూజించుకొనుచు, మేఘసందేశాలతో కాలముగడుపుచుంటిమి. టెన్‌సింగు, హిలారీ పున్నాన ఎవరెష్టను యెక్కకుంటే అమాత్రపు పరిచయమైనా మనకు దక్కేదికాదు. స్వరాజ్యానంతరం కాంగో, కటంగాలమీద వున్నశ్రద్ధ మన ఆయువుపట్టయిన పర్వతశ్రేణిపై లేకపోయె. ప్రపంచంయొక్క గుట్టుమట్టులను శ్రద్ధగా సాధించి శోధించే మానవశాస్త్రజ్ఞులుకూడ ఈవనికి పూనుకోలేకపోయిరి. నేపాలోని అవతాసిలోయలో 6 నెలల కాపురాన్ని సాగించిన బారన్ హైమన్ డార్ఫ్, నాగాలమధ్య నివసించుచున్న వెరియర్ ఎల్విన్ అంగ్లేయులే. ఇట్టి నిబిడమైన అంధకారంలో మనలకుండిన హిమాలయాలు మనచరిత్రలోని ప్రపరాఖ్యుని మోసగించినట్లే, మన రాజకీయప్రవరాఖ్యులైన నెహ్రూవారండితునిగూడ వంచించి నవ్వుచున్నవంటే అందులో వింత అంతగా లేదు.

(7) పాకిస్తానుకు ఇండియాకు కాశ్మీరు సందర్భములో యుద్ధం సంభవించనంతకాలము, ఈ తగాదా ఐక్యరాజ్యసమితిలో నానుతూ ఉండేటంతవరకు చీనాదురాక్రమణకు చుపతికలుగలేదు. ఒక సంవత్సరమునుండి పాకిస్తాన్ ఇండియాలమధ్య వైరుధ్యము పాటమరించడం చీనాతో అయూబ్ సంధిచేసుకొనుటకు ప్రయత్నించడం యెంతో అనుకూల వాతావరణాన్ని కలిగించింది.

(8) అట్లే నేపాలుకు ఇండియాకు సంబంధాలు చిట్లడంకూడ అత్యంతవసతికి కారణమైనది. యుద్ధం మరల సంభవించినట్లయితే చీనావారు కొండమీదకాకుండ క్రిందనుండే నేపాళదేశపు తరాయి అడవులలో మాటువెట్టుకొని గెరిల్లాయుద్ధాన్ని లాభకరముగా సాగించవచ్చు.

(9) గత 10 సంవత్సరాలనుండి బర్మా, ఇండోనీషియా, కొరియా, లావోసు, వియత్నాంలలో చీనారేపిన 'తిరుగుబాట్ల'లో ఆయా ప్రభుత్వాలకు ఇండియాప్రభుత్వము అండగా నుండలేదు. చీనాయెడల సానుభూతినే చూపుచుండినది. అందువల్ల ఆ చిన్నచిన్నదేశాలు దిక్కులేనిపై చీనాకు తలయొగ్గవలసి వచ్చెను. పైగా భయపడవలసిన స్థితిగూడ ఏర్పడెను. అందువల్లనే ఇండియాకు చీనాకు నేడు ఏర్పడిన ఒరిపిడిలో పై దేశాలన్నీ ఏషియాలో చేరినవే యైనను చీనాను ధిక్కరించుటకు ధైర్యము చాలకున్నవి. కాబట్టే సిరిమావో బండారు నాయకే (సిలోన్ ముఖ్యమంత్రిణి) ఇటీవల ఏర్పరచిన సమావేశము మనము ఆశించినంత సానుభూతిని బహిరంగంగా మనయెడల చూపలేదు.

(10) అమెరికా రష్యాలకు గొప్ప యుద్ధము తటస్థించినట్లయితే అమెరికా సేనలు ఇండియాకు దానికగా రాబోలవు. అట్టి పరిస్థితిలో చీనా ఇండియాను దిటుకపోడువవచ్చును. ఈ సంఘర్షణ ఉభయపక్షాల సరిహద్దు అయిన బెర్లిన్‌లోనే ఏర్పడగలదని అనుక్షణము విషమించుచున్న పరిస్థితులనుబట్టి చీనా ఆశించింది. అట్టి అమృతతుల్యమైన అవకాశముకొరకు ఉన్నాళ్ళు కాచుకొన్నది. ఇట్లుండగా కమ్యూనిస్టు క్యూబా సందర్భములోనైనా ఈ వైరుధ్యము తప్పదని చీనా నమ్మియుండెను. ఇదే సమయమని హిమాలయాల నుల్లంఘించి ఇండియాపైకి యుత్తివచ్చెను. కాని ఉన్నట్లుండి ఎక్కుపెట్టుకొన్న మారణయంత్రాలను క్యూబాలో రష్యా తలవనితలంపుగా ఉపసంహరించుకొన్నది. మరుక్షణమునుండి అమెరికా యుద్ధపరికరాలు ప్రవాహరూపంలో మూడుగంటలకొక విమానంవంతున ఇండియాలో వాలి తడవకు 10,000 పౌన్లబరువువంతున కుమ్మరించసాగినవి. ఇట్లే ఇంగ్లండు, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండు మనకు సహాయ సామగ్రులను అందజేయసాగినవి. దీనితో చీనాకు దుక్కఎదురైనది. క్యూబా సంఘర్షణలో రష్యా వెనకడుగువేయక అమెరికాతో ఢీకొనియుండిన యెడల మనగతి యిదా పాటికి తేలిపోయియుండెడిది.

(11) చీనాకు అన్నిటికన్న ముఖ్యమైన అనుకూలము దినదినానికి దిగజారుతుండిన మన కాంగ్రెసుపార్టీప్రతిష్ఠ. రాష్ట్ర కేంద్రస్థాయిలలో కాంగ్రెసుపార్టీలలోరేగుచున్న అంతఃకలహములు, కీచులాటలు, విధ్వంసకచర్యలు, అవినీతి, పార్టీసంస్థను బలహీనపరచినట్లు మన నాటుకమ్యూనిస్టు వార్తాపహులద్వారా ఎప్పటికప్పుడు శత్రు చీనాకు తెలియుచుండెను. అంతేకాక 1961 ఎన్నికలలో కాంగ్రెసు కమ్యూనిస్టు ఎన్నికరాతీలు, కలయికలు అన్నిచోట్ల ఏర్పడినవని, నిజాలను కాంగ్రెసు వెల్లారులోపలె ఎన్నడో వశించినదని, దొంగ సమ్మల పార్టీబలం నామమాత్రమేనని, చీనా కనుగొన్నది. ఇదీ దురాక్రమణకు తక్షణమైన ముఖ్యకారణము.

ఇటువంటి అత్యంత అనుకూలమైన వాతావరణంలో మనపైకి చీనా మారణయంత్రాలను మళ్ళించి మనలను వెనక్కునెట్టగలిగింది. (నశేషము)

ఇదీలోకవృత్తం

(3వ పేజీ తరువాయి)

క్రూషెవ్: యుద్ధాలతో మనకొంపలే మునిగితే?

ఈవిధంగా సంవాదం నడిచింది. లెనినిజం-మార్క్సిజం ప్రస్తుతానికి వర్తించవు గనక వాటిని మంటగల్పడం మంచిక్కి. అకపోతే, ట్రాట్‌స్కీ విధానానికీ, మావో విధానానికీ హస్తిమశకాంతరం వున్నది.

మొదటిసంగతిః ట్రాట్‌స్కీహయాంలో అణ్వస్త్ర యుద్ధపు గొడవలేదు. అందువలన, ప్రపంచ విప్లవవాదం ఆనాడు భయంకర స్వరూపాన్ని ధరించలేదు.

రెండవ సంగతిః ఏకదేశపు సోషలిజం (కమ్యూనిజం) అనే స్టాలిన్‌వాదమే ట్రాట్‌స్కీ ప్రపంచ విప్లవవాదంకంటె భయంకరమైనది. ఏకదేశంలో కమ్యూనిజం సంపాదించిన మిలిటరీ శక్తితో ఇతరదేశాలలో కమ్యూనిజమును వ్యాప్తిచేయడం కంటె, ఆయాదేశాలలో పరిస్థితుల అనుకూల్యంవలన వచ్చే విప్లవాలకు ఒక కేంద్ర విప్లవ నేతృత్వం వుండడం నయం కాదా?

ట్రాట్‌స్కీ మరణానంతరం ఈవిధంగా రష్యా నియంత వైనామీదనుండి అన్యాయదేశంగా ట్రాట్‌స్కీ విధానాన్ని నిందించడం న్యాయంకాదు. స్టాలిన్ నిజస్వరూపాన్ని లోకానికి వెల్లడిచేసిన ప్రథముడు లోకమాన్య లియోన్ ట్రాట్‌స్కీ. స్టాలినిజమును రూపుమాపదలచిన క్రూషెవ్ పోకడకు ఆయనే జన్మదాత. అట్టి మహాపురుషునిమీద ఒక అభాండం వేయడం నలుకాదు.

స్టాలిన్ బాధకు, హత్యలకు గురియైన అనేకమందిని నేడు క్రూషెవ్ ప్రభుత్వం కీర్తిస్తున్నది; వారు నిర్దోషులని, లేక చంపవలసినట్టివారు కారని ప్రకటిస్తున్నది. ఆ దుర్మార్గపు దుష్కృతానికి నాందీప్రస్తావన ట్రాట్‌స్కీ నిర్బంధ ప్రవాసం. ట్రాట్‌స్కీ అన్యాయానికి గురియైనాడని ఏనాడో క్రూషెవ్ ప్రకటించవలసి యుండెను. అది జరగని కారణాన, ట్రాట్‌స్కీ అనుయాయులలో అనేకులకు రష్యామీదవుండిన ద్వేషం చైనా యెడల కనుకూల్యంగా మారింది. క్రూషెవ్-మావో సంవాదములోని ట్రాట్‌స్కీ నింద ట్రాట్‌స్కీ వాదులను చైనా ఒడిలోకి నేరుగా పంపడమవుతున్నది.

ట్రాట్‌స్కీవాదం అమెరికాలో, లాటిన్ అమెరికాలో, సింహళం, మలయా సీమలలో వ్యాపించివున్నది. ఈ దేశాలలోని ట్రాట్‌స్కీ వాదులు మంచి పలుకుబడిగలవారు. జనసామాన్యంతో వారికి గట్టి సంపర్కమున్నది. ఇట్టివారిని తన విరోధియైన చైనా ఒడిలోకి పంపడంవలన రష్యాకు వచ్చినలాభం?

రష్యా విప్లవాన్నిగూర్చి ఉద్గ్రంథం వ్రాసినవాడు ట్రాట్‌స్కీ. ఇప్పటికీ లేవటికి ఆ విప్లవాన్నిగూర్చిన క్రమమైన చరిత్ర అదే-విప్లవకారునిదృష్ట్యా.

లెనిన్‌తోబాటుగా రష్యా విప్లవ విజయానికి తోడ్పడినవాడు ట్రాట్‌స్కీ. మహామేధావి. విప్లవోత్సాహం నిండివుండే మనిషి. ఇప్పటికీ ఆయనకంటె ఎన్నోరెట్లు తక్కువ మనిషి అతణ్ణి పార్టీలో ఓడించి, దేశనుండి వెళ్ళగొట్టగలిగినాడు. కడకు మెక్సికో ప్రవాసంలో ట్రాట్‌స్కీ దుర్మరణంపాలైనపుడు ఆ హత్యకు స్టాలినే కారకుడనిగూడా అన్నారు. అంతకు పూర్వం ట్రాట్‌స్కీ సంతానాన్ని స్టాలిన్ హింసింపజేసి, చంపినాడని అంటారు.

స్టాలిన్ 'ఉక్కుమనిషి'కావడంచేతనా ఇదిసాధ్యమైనది? అట్లనుకుంటే, ట్రాట్‌స్కీ అంతకంటె ఉక్కుమనిషి. రెడ్‌ఆర్మీని సంఘటితపరచి 22 రంగాలలో శత్రుకూటాన్ని ఎదుర్కొని, ఎక్కడికక్కడ ధ్వంసంచేసి, విప్లవాన్ని అజేయం చేసినాడు.

అట్టి విప్లవబ్రహ్మను, రెడ్‌ఆర్మీ నిర్మాతను, గొప్పసిద్ధాంతవేత్తను ఒక రెండవ-మూడవరకం పార్టీ వర్కర్ తన మాయోపాయంచేత, క్రూరత్వంచేత వంచించినాడు. అందులో కృతకృత్యుడై, అనేక హత్యలను దరిమిలాన చేయించినాడు. ఇన్నిచేసినా, అతణ్ణి ఎర్రటి ప్రపంచానికి 'మకుటంలేని చక్రవర్తి'గా ఆరాధించారు.

క్రూషెవ్ ఆ భాండాన్ని పగలగొట్టినాడు. దానితో, కొంతకాలం, ఎర్రటి ప్రపంచం అయోమయావస్థలో పడింది. ఆ సమయంలో వెలుగుబాట చూపించేటట్లు బయలుదేరి చైనా మహానాయకుడైన మావో స్టాలిన్ దార్శనిక పాత్రను పునరుద్ధరించి కొంచెం అతిగా ప్రవర్తించినందుకు నిరసించి, తొందరపాటునుచూపినందుకు క్రూషెవును నిందించాడు. సన్నగా ఆరంభమైన ఈ 'స్వల్పమైన' విభేదం పెంగకాయంతగా పరిణమించి, కడకు పనసకాయంతపెద్దదై, ఒక పవర్‌బ్లాక్‌లో అంతర్‌బ్లాక్ ఏర్పడడానికి దారితీసింది.

ఇంతకూ చెప్పవచ్చిందేమంటే, స్టాలిన్ అనే క్రూరుణ్ణి, హంతకుణ్ణి, క్రూషెవ్ కంటె పూర్వం, టిటోకంటెపూర్వం ఎదిరించినవాడు ట్రాట్‌స్కీ. అనాడు విభేదాలను ప్రజాస్వామిక పద్ధతిలో పార్టీలో చర్చించుకునే వీలుండివుంటే కథ ఈ విధంగా నడిచేదికాదు.

ఇప్పటికైనా ఆ పద్ధతి ఆ పార్టీలోకి వచ్చిందా?

• • •

ఈయుద్ధ సమయంలో మనం తటస్థనీతిని మానుకొని, గట్టిగా పాశ్చాత్యులను కౌగిలించుకోవలెనని ఈ దేశంలో కొందరు బండితంగా చెబుతున్నారు.

దీనికి జవాబు అమెరికాప్రభుత్వ ఉపకార్యదర్శి హారిమన్‌ద్వారా దొరికింది.

రష్యామిగ్గులు ఇస్తూవుంటే గనక స్వీకరించండి-వాటికి మిలిటరీ ప్రాధాన్యంలేదు. తర్ఫీదుకు పనికివస్తవి, అంతవరకు మేలే-ఈ సమయంలో రష్యావద్ద సాయంపొందినందువల్ల అమెరికా ఇండియాకు సాయం మానదు-ఉభయులవద్ద ఇండియా సాయం పొందవచ్చు మంచిది-.....

అదేహారిమన్‌ధోరణి. ఇందుకు హేతువు? అమెరికన్లు రష్యన్లను ప్రేమించడం ఆకస్మికంగా నేర్చుకున్నారా? కానేకాదు. మరేమి కారణం?

పెద్దలిద్దరికీ కొత్త బుద్ధివచ్చింది. 'మనం ఏ రంగంలోకి దిగినా అది కలహాన్ని పెంచి, భస్మాసురయానికి దించుతుంది గనక మనం తగాదాలోకి పోవద్దు. మనకుతోచిన సహాయం ఎవరికైనా చేద్దాం. అంతే'-అనే అగ్రిమెంటు వారికి లోలోన కుదిరింది.

చైనా తమకు ఉమ్మడిశత్రువు అని ఉభయులు గ్రహించారు-క్రూషెవ్‌ధ్యేయం నిర్విఘ్నంగా ఎగిరినవ్వాల్లా, ఈనీతి అవలంబించబడుతుంది.దానికి భంగంకలిగినా, ఏమవుతుందో ఎవరూ చెప్పలేరు.

రష్యానియంతమీద, కేవలం చైనాను దూషించరాదనే ఒత్తిడి కొంత లేకపోలేదు. ఈ ఒత్తిడి అంతలోవుండక పెరిగి పెద్దదై, ఎర్రప్రపంచమంతా ఏకమైనిల్వవలెననే వున్మాదంలోకి దిగితే అనాడు క్రూషేవూ మిగలడు, అతని శాంతియుత సహజీవనమూ మిగలదు.

అందువలన, ఇప్పటి పరిస్థితిని భద్రముగా వుంచడానికి క్రూషేవ్ విశ్వప్రయత్నము చేస్తాడు.

ఇట్టి సందర్భంలో, మనం మననీతిని మార్చుకొనవలసిన అవసరం యేమి వచ్చింది?

ఏ నీతి అయినా కాలానుగుణ్యంగా వుంటుందిగాని, కేవలం అటో, ఇటో పడదు. మనం నీతిని మార్చడానికి సిద్ధంగా వుండవలెనుగాని గబుక్కున మార్చరాదు.

• • •

డాంగే విదేశయాత్రవలన మనకు వుపకారమే కలగవచ్చునని లాల్‌బహదూర్‌శాస్త్రి అభిప్రాయం. అట్లేకావచ్చును. చూదాం, పర్యవసానం.

(గ్రాము) : భారత్ * టెలిఫోన్ : 44.

కమ్మని కాఫీకి - సువాసన వక్కపొడికి

★ రెడ్డీస్ కాఫీపొడి

★ భారత్ వక్కపొడి

పేరు - ప్రఖ్యాతి చెందినవి.

: విక్రేతలు :

పి. కోటారెడ్డి, బి. తిరుపతిరెడ్డికంపెనీ

ట్రంకురోడ్డు—కావలి

Edited, printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore.